SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

303855

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

	విజయవాడద్వారా	పోస్టుద్వారా
	రూ. పై.	రూ. పై
సంవత్సర చందా	64–50	73–00
అర్ధ సంవత్సరం	32–25	36–50
3 నెలల చందా	16–50	18–25
నెల చందా	5–50	6–25

ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

ఉదయం *** విజయవాడ మంగళవారం 25–7–1972 Regd H No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 59 సంచిక 113 6 పుటలు వెల 16 పైసలు ఎక్స్‌ట్రా డ్యూటీ 2 పైసలు మొత్తం 18 పైసలు

ముంకివాడల నిర్మూలన కార్యక్రమాల అమలుకు ప్రత్యేక మండలి

శాసనసభ వచ్చే సమావేశంలో బిల్లు: మంత్రి లుకలాపు లక్ష్మణదాసు ప్రకటన

పురపాలక ప్రాంతాల్లోని ప్రభుత్వ ఖాళీ స్థలాలను వెంటనే సేకరించాలని ఆదేశించినట్లు కూడా వెల్లడి

"కారణం ఏదైతేనేం నీ క్కావలిసిన బదిలీ అయ్యింది."

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, జులై 24

రాష్ట్రంలోని అన్ని పట్టణాలలో శీఘ్రంగా మురికివాడల నిర్మూలన కార్యక్రమం అమలుపరచడంకోసం మురికివాడల నిర్మూలన మండలిని ఏర్పాటుచేస్తూ ప్రభుత్వం వచ్చే శాసనసభ సమావేశంలో ఒక బిల్లును ప్రతిపాదించగలదని గృహనిర్మాణ శాఖామంత్రి శ్రీ లుకలాపు లక్ష్మణదాసు నేడు శాసనసభలో చెప్పారు.

ప్రశ్నోత్తరాల సమయంలో మురికివాడల నిర్మూలన గురించి సభ్యులు వేసిన అనేకమైన ఉప ప్రశ్నలకు ఆయన జవాబిస్తూ పై విషయం తెలియజేశారు.

ఈ కార్యక్రమంపై అయ్యే ఖర్చులో మూడువంతులు కేంద్ర ప్రభుత్వం, ఒక వంతు ఆయా పురపాలక సంఘాలు భరించవలసి వుండగా, పురపాలక సంఘాలు తమ వాటాను సమకూర్చుకొనలేకుండా వున్నాయని మంత్రి అన్నారు. అందువలన 1971—72 వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం కేటాయించిన 2515 వేల రూపాయలలో 1770 వేల రూపాయలు మాత్రమే ఖర్చు అయి, మిగిలినది అలాగే వుండిపోయిందని, నిర్ణీత కాలంలో వాడుకొనకపోతే అది మురిగి పోగలదని మంత్రి అన్నారు.

ఖర్చులో నాల్గవవంతు డబ్బును పురపాలక సంఘాలు సమకూర్చుకొనలేకుండా వున్నప్పుడు ప్రభుత్వం తన నిధులనుంచిగానీ, లేకపోతే జీవిత భీమా సంస్థ నుంచిగానీ ఆమేరకు వారికి ఋణాలు ఇచ్చి, ఆవిధంగా కేంద్రం ఇచ్చే సహాయం వాడుకొనడంవలన ఈ పథకాలు వెంటవెంటనే అమలు పరచుకొన వచ్చునని శ్రీ అప్పన్నదొర (కాం) శ్రీ కొండా లక్షణ బాపూజీ (కాం) శ్రీ వై. వెంకటరావు (స్వత. ప్ర. స.) శ్రీ వి. శ్రీ కృష్ణ (క) ప్రభృతులు మాట్లాడారు.

ఈ వ్యవహారాలన్నీ చూచుకొనడానికి మురికివాడల నిర్మూలన కార్యక్రమాలు క్రమబద్ధంగా అమలు పరచడానికి ఒక ప్రత్యేకమైన సంస్థ అవసరమని ప్రభుత్వం భావిస్తున్నదని, అందువలన త్వరలోనే ఇందు కొరకు ఒకబోర్డు ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని, ఈ బోర్డు ఏర్పాటుకు ప్రభుత్వానికి అధికారాన్ని ఇచ్చే బిల్లును వచ్చేశాసన సభ సమావేశంలో ప్రవేశపెట్టగలమని శ్రీ లక్ష్మణదాస్ అన్నారు.

మరికొన్ని ఉప ప్రశ్నలకు ఆయన జవాబిస్తూ, నిధులు సమకూర్చుకొనలేక పోవడమే గాక, చాలా పురపాలక సంఘాలు మురికివాడలలో నివసించే ప్రజలకు ప్రత్యామ్నాయ నివాస వసతి గృహాలు నిర్మాణానికి స్థలాలు లేవని కూడా చెబుతున్నాయని మంత్రి అన్నారు. సామాన్యంగా మురికి వాడలలో నివసించేవారు వున్న చోటనే వుండిపోవాలనే మనస్తత్వం కనిపిస్తున్నదని, అక్కడి నుంచి వరోక ప్రాంతంలో నిర్మాణం అయే ఇళ్లకు మారడానికి వారు సంసిద్ధం కాకపోవడం సిద్ధపడలేదని ఆయన చెబుతూ, వారు నివసించేచోట్ల స్థలాలను పురపాలక సంఘాలు సేకరించడానికి కూడా రాబోయే చట్టం తోడ్పడుతుందని వివరించారు.

ఇప్పుడు వున్న పథకాలను అమలుచేసి తద్వారా కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని వాడుకోవడానికి అవసరమైన తమ వాటా ధనాన్ని పురపాలక సంఘాలు సమకూర్చుకొనకుండా వున్నందువల్లను, అందుకు తోడుగా ఇళ్ల నిర్మాణానికి స్థలాలు దొరకడంలేదని చెబుతున్నందువల్లను, వారు ఈ కార్యక్రమం పట్ల సరియైన శ్రద్ధ తీసుకోవడంలేదని తేలుతున్నదని శ్రీ లక్ష్మణదాస్ అన్నారు.

ఇదంతా ప్రభుత్వ అసమర్థత యొక్క ఫలితంగా కనిపిస్తున్నదని, మురికివాడలు నిర్మూలించవలసే ప్రభుత్వ కార్యక్రమాన్ని గురించి, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సహాయాన్ని గురించి పురపాలక సంఘాలు నిర్వహించవలసిన బాధ్యతలను స్పష్టీకరించి నదా ? అని శ్రీ శ్రీనివాసులురెడ్డి (ఎస్. డి ఎస్.) అడిగారు.

అన్ని విషయాలు వారికి తెలియజేశామనీ, అయితే తమని కాసటువంటి భారములపై డబ్బు ఖర్చుపెట్టలేకుం అనే వాదం పురపాలక సంఘాలు చేస్తున్నాయని మంత్రి అన్నారు.

తాను కూడా ఒక పురపాలక సంఘం అధ్యక్షుడనని, పురపాలక సంఘాలపై అటువంటి నిందవేయడం సబబుకాదని, నిధులు సమకూర్చితే పథకాలు అమలు చేయడానికి పురపాలక సంఘాలు సిద్ధంగా వున్నాయని శ్రీ అప్పనదొర అన్నారు.

శ్రీ నాగిరెడ్డి వేసిన ప్రధాన ప్రశ్నకు ఇచ్చిన సమాధానంలో కేంద్రం మంజూరు చేసిన 2515 వేల రూపాయలలో 1770 వేల రూపాయలు సికింద్రాబాద్‌లోని క్రొత్త బోలుగుడా ప్రాంతంలో అమలు జరిపిన మురికి వాడల నివారణ పథకంపై ఖర్చు చేయడం జరిగిందని మంత్రి చెప్పారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. శ్రీకృష్ణ వేసిన ఇంకొక ప్రశ్నకు ఇచ్చిన సమాధానంలో, హైదరాబాద్, సికింద్రాబాద్, విజయవాడ, విశాఖపట్నం, ఏలూరు, ఒంగోలు, చీరాల, నెల్లూరు, మచిలీపట్నం, ఆదోని, కర్నూలు పురపాలక సంఘాలు మురికివాడల నివారణ కొరకు ఇళ్ల కట్టడానికి స్థలాలు వున్నాయని అన్నందువలన అందుకొరకు ఆ పట్టణాలను ఎన్నిక చేయడం జరిగిందని శ్రీ లక్ష్మణ దాస్ చెప్పారు.

మొదట వేసిన ప్రశ్న సందర్భంలో సమాధానాలు ఇచ్చినప్పుడు, స్థలాలు దొరకడం లేదని పురపాలక సంఘాలు చెబుతున్నాయనీ, జవాబులు పరస్పర విరుద్ధంగా వున్నాయనీ శ్రీమతి డి. ఇందిర (ఇండి) సమస్య లేవనెత్తారు. స్థలాలు అభ్యర్థిస్తున్నాయని ఈ పురపాలక సంఘాలు చెప్పినప్పుడు, కేంద్రం ఇచ్చిన

(మిగత 4 వ పేజీలో)

భూటాన్ యువరాజుకు పట్టాభిషేకం

న్యూఢిల్లీ, జులై 24 : 17 సంవత్సరాల వయస్సుగల భూటాన్ యువరాజు జిగ్మీ సింగే వాంగ్ చుక్ నేడు లాంచనంగా భూటాన్ కొత్త రాజుగా సింహాసనం అధిష్ఠించారని నేడు యిచ్చట అందిన వార్తవలన తెలుస్తున్నది.

రాజ వంశంలో ఈయన నాలుగవ రాజు. జిగ్మీ సింగే వాంచుక్ భూటాన్‌లోను, ఇంగ్లాండులో విద్యాభ్యాసం చేశారు. భూటాన్ ఆచారాలు, బవుద్ధ మత గ్రంథాలు ఆయనకు కరతలామలకం.

కౌలుదార్లకు ఆర్థిక సహాయ కార్పొరేషన్

తమిళనాడు ప్రతిపాదన : కేంద్రం పరిశీలన

మద్రాసు, జులై 24: గరిష్ఠ కమతాల నిర్ణయం అమలు జరిగిన తర్వాత, మిగులు భూములను పొందే కౌలుదార్లు, తాము సాగు చేసుకుంటున్న భూములపై యాజమాన్యపు హక్కులు పొందడానికి అప్పులు ఇచ్చి సహాయపడడానికి కౌలుదార్ల ఆర్థిక సహాయ కార్పొరేషన్ ఏర్పడాలని తాను చేసిన సూచన పరిశీలనకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి ఢిల్లీనుంచి నేడిచ్చటికి రాగానే విలేఖరులకు చెప్పారు.

తమిళనాడులో ఏర్పాటు చేసే ఇలాంటి సంస్థకు పూర్తి ఆర్థిక మద్దతు ఇవ్వాలని కూడా కేంద్రాన్ని కోరివున్నామన్నారు.

తమిళనాడులో ప్రస్తుతం కౌలుదార్లకు సంబంధించిన రికార్డులు తయారు అవుతున్నవన్నారు.

గరిష్ఠ కమతాల నిర్ణయం అమలు తర్వాత మిగులు భూములకు చెల్లించే నష్టపరిహార మొత్తం ఆ భూములు కేటాయించబడే వారి నుంచి వసూలు చేయాలని ముఖ్యమంత్రుల సభలో నిర్ణయం జరిగింది. ఈ పరిహార మొత్తం కూడా మిగులు భూముల శిస్తు రేట్లకు— లేదా— కౌలు రేట్లకు కొన్ని రెట్లుగా వుండాలన్న నిర్ణయంకూడా జరిగింది.

కౌలుదారులు తాము సాగు చేసుకొనే కౌలు భూములకు యాజమాన్యపు హక్కులు పొందడానికి చెల్లించవలసిన నష్ట పరిహారం మొత్తాలు, కౌలుదార్ల ఆర్థిక సహాయ సంస్థ నుంచి అప్పుగా పొందే వసతిని ఇప్పుడు కలిగించదలుస్తున్నారు.

తమిళనాడులో అయిదుగురు సభ్యులు గల కుటుంబానికి 15 స్టాండర్డు ఎకరాలు గరిష్ఠ కమతంగా నిర్ణయిస్తూ ఇదివరకే చట్టం చేశారు. ఇప్పుడిది మామూలు ఎకరాలలో 12.8 ఎకరాలు కాగలదని ముఖ్యమంత్రుల సభ నిర్ణయించిన రెండుసంటలమాగాణి భూమి గరిష్ఠ పరిమితి 10—18 ఎకరాలుగా వుండాలనే నిర్ణయానికి సరిపోతున్నది కనక కొత్తగా చట్టం మార్పు చేయవలసినదేమీ లేదని ముఖ్యమంత్రి వివరించారు. అన్ని రాష్ట్రాలలో కంటే ముందుగానే తమిళనాడులో భూసంస్కరణలు అమలు జరిగినవన్నారు.

పోతే అయిదుగురికి మించిన సభ్యులు గల కుటుంబానికి గరిష్ఠ కమతంగా 40 స్టాండర్డు ఎకరాలను ఇది వరకే నిర్ణయించారని ఇప్పుడు దానిని 30 స్టాండర్డు ఎకరాలకు తగ్గించవలసి వున్నదని, ఆ పని వచ్చే రెండు మూడు నెలల్లో చేయగలమన్నారు.

—:o:—

కరాచీలో కర్ఫ్యూ

న్యూఢిల్లీ, జులై 24 : కరాచీ నగరంలోని నాలుగు ప్రాంతాలలో అల్లర్లు, లూటీలు, కొట్లాటలు కారణంగా నేటి సాయంకాలం 5 గం.ల నుంచి రేపు ఉదయం 10.గం.ల వరకు కర్ఫ్యూ విధించినట్లు పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

రెండు వారాల క్రిందట భాషా వివాదంపై ప్రారంభమైన కొట్లాటలకు నిలయమైన ఈ నాలుగు ప్రాంతాలలోను పట్టణ వాసులకు—పాకిస్తాన్ రేంజర్లు (పోలీసులు) మధ్య పిరులలో తుపాకి కాల్పులు జరిగినవని, నలుగురు గాయపడ్డారని కూడా ఆ రేడియో వెల్లడించింది.

ఆంధ్రప్రదేశ్ ఓవర్‌డ్రాఫ్ట్‌ల పై కొంతకాలం మారుటోరియం

శాసనసభలో సభ్యుల విజ్ఞప్తి : కేంద్రంపై ఒత్తిడి తేవాలని సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 24 : రిజర్వు బ్యాంకుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చెల్లించవలసిన ఓవర్‌డ్రాఫ్ట్ బకాయాలపై కొంతకాలంపాటు కేంద్ర ప్రభుత్వం మారుటోరియం విధించాలని నేడు శాసనసభలో ప్రతిపక్షనాయకుడు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ సూచించారు.

ప్రశ్నోత్తరాల సమయంలో ఓవర్‌డ్రాఫ్ట్‌ను గురించి శ్రీ ఎన్. శ్రీనివాసులు రెడ్డి (ఎస్. డి. ఎస్.) ప్రశ్నించిన సందర్భంలో ప్రతిపక్ష నాయకుడు పై సూచన చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై మారుటోరియం కొరకు వత్తిడి తేవాలని కోరారు.

ఆర్థికమంత్రి శ్రీ అనగాని భగవంతరావు యీ సూచనకు సమాధానం యిస్తూ మారుటోరియంకూడా అరవ ఆర్థిక సంఘం పరిశీలనాంశాలలో ఒకటని అన్నారు.

మారుటోరియం గాకుండా మొత్తం ఓవర్‌డ్రాఫ్ట్‌ను కేంద్రప్రభుత్వం వదిలి వేసుకునే టట్లు (రైట్ ఆఫ్) చూస్తే బాగుంటుందని శ్రీ శ్రీనివాసులురెడ్డి సూచించగా, ఆర్థికమంత్రి కేంద్రం అటువంటి చర్య తీసుకుంటే తాము హర్షిస్తామని అన్నారు.

ప్రధాన ప్రశ్నకు జవాబిస్తూ రు 70 కోట్ల 86 లక్షల ఓవర్‌డ్రాఫ్ట్‌లో కొంత భాగం రిజర్వుబ్యాంక్‌కు ఆంధ్రప్రదేశ్ తరఫున కేంద్రం చెల్లించిందనీ, ఈ మొత్తంలో 15 శాతం అనగా రు 10 కోట్ల 63 లక్షలు ఆరు సమాన నెలసరి వాయిదాలలో యీ యేడు చెల్లించవలసి వున్నదనీ, మిగిలింది ఎలా చెల్లించాలో యింకా నిర్ణయం కావలసి వున్నదని మంత్రి చెప్పారు.

కేంద్రంలోని కొత్త మంత్రులు తమ తమ పదవీ బాధ్యతల స్వీకారం

న్యూఢిల్లీ, జులై 24 : శ్రీ డి. పి. ధర్ నేడు యోజనా భవన్‌కు వెళ్ళి ప్రణాళికా మంత్రిపదవీ బాధ్యతలను స్వీకరించారు. ప్రణాళికా సంఘం సభ్యులతోను, సంఘం సీనియర్ అధికారులతోను ఆయన సమావేశం జరిపారు.

శ్రీ టి. ఏ. పాయ్ నిన్న రైల్వే మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే రైల్వే శాఖ కార్యాలయానికి వెళ్ళి తన పదవీ బాధ్యతలను స్వీకరించారు. రైల్వేలు ఎదుర్కొంటున్న ప్రధానమయిన సమస్యల గురించి రైల్వేబోర్డు అధ్యక్షునితోను, సభ్యులతోను సమాలోచనలు జరిపారు.

శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు పారిశ్రామిక అభివృద్ధి మంత్రిగా పదవీ బాధ్యతలను స్వీకరించారు. శాస్త్ర వ్యవహారాలు అభివృద్ధి పోర్టుపోలియో ఆయన అదీనంలోనే వుంటుంది.

సహాయమంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ నేడు సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ కార్యాలయానికివెళ్ళి తన కొత్తపదవీ బాధ్యతలను స్వీకరించారు.

బందరు–కాకినాడ రేవుల అభివృద్ధి

శాసన సభలో మంత్రి శ్రీ మాణిక్‌రావు వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 24: మచిలీపట్నం రేవు అభివృద్ధికి మొదటి దశ కార్యక్రమం కింద రు. 184.07 లక్షలు మంజూరు యిచ్చినట్లు పురపాలక, రేవుల శాఖ మంత్రి శ్రీ ఎం. మాణిక్‌రావు నేటి ఉదయం శాసన సభలో తెలియజేశారు.

1972—73 సంవత్సరానికి రు. 74.42 లక్షల ఖర్చు కాగల వోడ రేవుల పద్దులను శ్రీ మాణిక్‌రావు సభలో ప్రవేశపెడుతూ గత నాలుగు సంవత్సరాలుగా మచిలీపట్నం రేవు అభివృద్ధికి ఏటా రు. 10 లక్షలు కేటాయించబడుతూ వచ్చిందని అన్నారు.

1972—73 సంవత్సరానికి కూడా రు. 10 లక్షలు కేటాయించడానికి నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.

కృష్ణ పట్నం రేవువద్ద గట్టు రక్షణ పనులకు రు. 8 వేలు కేటాయించారు.

శ్రీ మాణిక్‌రావు ఇంకా యిలా అన్నారు: ఆంధ్రప్రదేశ్‌కు తూర్పు తీరంలో 600 మైళ్ళు కోస్తా ప్రాంతం ఉంది. అందు ఎనిమిది వోడ రేవులు ఉన్నాయి. వీటిలో విశాఖపట్నం లోని రేవు పెద్ద తరహాకు చెందినట్టిది. భారత ప్రభుత్వం వారి పరిపాలన నియంత్రణ క్రింద ఉన్నది. మిగిలిన ఏడు వోడ రేవులు రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణ క్రింద ఉన్నాయి. కాకినాడ మచిలీపట్నం మధ్యతరహా వోడ రేవులుగాను కృష్ణా పట్నం భీముని పట్నం, వాడరేవు, సూర్యలంక నర్సాపురం కళింగపట్నం చిన్న తరహా వోడ రేవులుగాను వర్గీకరించడం జరిగింది.

పైన తెలిపిన రెండు మధ్యతరహా వోడ రేవులలో నాలుగవ పంచవర్ష ప్రణాళికా కాలంలో మచిలీపట్నం వోడ రేవు అభివృద్ధి రు. 50 లక్షల వ్యయంతో రాష్ట్ర రంగం క్రింద, కాకినాడ వోడరేవు అభివృద్ధి రు. 100 లక్షల వ్యయంతో కేంద్ర రంగంక్రింద చేపట్టబడినాయి. అయిదు చిన్న తరహా వోడ రేవుల అభివృద్ధి అనేక కారణాల వలన ముఖ్యంగా నిధుల కొరత మూలంగా చేపట్టడానికి వీలు పడలేదు. ప్రణాళికా పనులు (కేంద్రరంగం) కాకినాడ వోడ రేవు:— నాలుగవ పంచవర్ష ప్రణాళికా కాలంలో కాకినాడ వోడరేవు అభివృద్ధికి గాను, కేంద్ర ప్రభుత్వ నౌకాయాన రవాణా మంత్రిత్వ శాఖ రు. 100 లక్షలను ఋణ సహాయాన్ని మంజూరు చేసింది. 1970—71 లో రు. 20.00 లక్షలు మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం విడుదలచేసింది. ఆ సంవత్సరంలో ఈ మొత్తం పూర్తిగా ఖర్చు చేయబడింది.

1971—72 లో భారతప్రభుత్వం రు. 40 లక్షలు మొత్తాన్ని విడుదల చేసింది. కేంద్ర సహాయం మొత్తం ఆలస్యంగా విడుదల అయిన కారణంగా ఈ సంవత్సరంలో రు. 20.5 లక్షలు మొత్తం మాత్రమే ఖర్చు అయింది.

జరుగుతున్న సంవత్సరంలో వినియోగించడానికిగాను మిగతా మొత్తం ప్రత్యేకించబడింది. 1972—73 సంవత్సరంలో రు. 26లక్షలు విడుదల చేయవలసిందని కేంద్ర ప్రభుత్వం కాకా యాన రవాణా మంత్రిత్వ శాఖనుకోరడం జరిగింది. ఆ మొత్తం రావలసి ఉంది. ఈ లోగా ఈ రేవు అభివృద్ధి నిమిత్తం వెనుకటి సంవత్సరంలో వ్యయపరచని రు. 19.5 లక్షలు సహా 1972—73 లో రు. 42.52 లక్షలు వ్యయపరచడానికి ప్రతిపాదించబడింది.

ప్రణాళికేతర పనులు: సముద్రయానానికి ఉపకరించే సామగ్రి బొగ్గుకొనుగోలుకు భవాల మరమ్మతుకు నావల వోడల సరంజామాకు వోడరేవు సిబ్బందికి ప్రణాళికా పథకాలలో చేరని పనులకు అయే ఖర్చును భరించడానికి ప్రభుత్వ రంగంలో ప్రణాళికేతరపథకాలక్రింద రు. 18.90 లక్షలు సమకూర్చబడింది.

—:o:—

రాజధానిలో కిరోసిన్ కొరత

ప్రభుత్వ [illegible] ఆయిల్ కార్పొరేషన్ వైఖరిపై టోకు వర్తకుల విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 24 : రాజధానిలో కొన్ని వారాలుగా పౌరులు ఎదుర్కొంటున్న తీవ్రమైన కిరసనాయిల్ కొరత విషయంలో రాష్ట్రప్రభుత్వము, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ అనుసరిస్తున్న అసహాయ వైఖరిని జంటనగరాల కిరోసిన్ ఆయిల్ టోకువర్తకుల సంఘం నిశితంగా విమర్శించింది.

ఈ సంఘం నిన్న ఉదయం కిరోసిన్ కొరత పరిస్థితిని సమీక్షించిన పిమ్మట సంఘం అధ్యక్షుడు శ్రీ పుల్లయ్య పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ వాగన్లు దొరకనప్పుడు ప్రత్యామ్నాయముగా ఏర్పాటు చేయవలసిన బాధ్యతగల ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ అందుకు విముఖముగా ఉన్నదనీ, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఉదాసీనత వహించక తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. రాజధాని అవసరాలు తీర్చడానికి 3 వేల కిలోలీటర్ల కిరోసిన్ అవసరమనీ, అందులో 2200 కిలోలీటర్లు మాత్రమే ఉత్పత్తి, పీంస్థల నుంచి ప్రస్తుతం అందుతున్నదనీ, వీటిలో ఎక్కువ మొత్తం అందజేసే ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ రైలు వ్యాగన్ల కంటే లారీల ద్వారా ఎక్కువ వ్యయం అవుతుందనే భయంతో సరఫరా చేయడానికి సిద్ధముగా లేదని తెలిపారు. అటువంటప్పుడు ఆ యాణా ఖర్చు తామే భరించడానికి సిద్ధముగా ఉన్నామని, అందుకొరకు లీటరుకు 3 పైసల చొప్పున ధర పెంచమని అడిగితే ప్రభుత్వం అందుకు వ్యతిరేకత తెలిపినదని ఆయన చెప్పారు. ప్రధానమైన వాగన్ల కొరత అలా ఉండగా రాజధానిలో ప్రభుత్వం అనుసరిస్తున్న పంపిణీ విధానం చాలా అధ్వాన్నంగ ఉన్నదనీ, పత్రికా ప్రతినిధుల సమావేశానికి హాజరైన అనేకమంది కిరోసిన్ ఆయిల్ టోకు వర్తకులు వీర్యాయ చేశారు.

హైదరాబాద్ నగరానికి అభివృద్ధి మండలి త్వరలో ఏర్పాటు

అసెంబ్లీలో మంత్రి మాణిక్‌రావు ప్రకటన : మునిసిపల్ యంత్రాంగాన్ని పటిష్టంచేసే యోచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జులై 24 :

హైదరాబాద్ నగరానికి త్వరలో అభివృద్ధి మండలిని ఏర్పాటు చేస్తున్నట్లు నేడు శాసనసభలో మునిసిపల్ పరిపాలనశాఖ మంత్రి శ్రీ ఎం. మాణిక్‌రావు ప్రకటించారు.

హైదరాబాద్ నగరం ఇప్పుడు తీరు తెన్ను లేకుండా పెరుగుతున్నదని, అందువల్ల ఒక పద్ధతి ప్రకారం నగరాన్ని అభివృద్ధి చేసేందుకు ఈ అభివృద్ధి మండలి పని చేయగలదని ఆయన తెలిపారు.

మునిసిపల్ పరిపాలన రేవులకు సంబంధించిన బడ్జెట్ పద్దులపై జరిగిన చర్చకు మంత్రి సమాధానమిస్తూ పై విషయాలు చెప్పారు. సభవారు ఈ పద్దులను ఆమోదించారు.

ఎన్నికల చట్టం మార్పు

ఎన్నికల చట్టంలో మార్పుచేయాలనే దృష్టితోనే 63 పురపాలక సంఘాలలో ఎన్నికలను మూడు మాసాలపాటు వాయిదావేయడం జరిగిందని మంత్రి శ్రీ ఎం. మాణిక్‌రావు ప్రకటించారు.

పురపాలక సంఘాలను దశాబ్దాలుగా కొందరు అంటి పెట్టుకుని వున్నారని, అందుకోసమే ప్రత్యక్ష ఎన్నికల సరళి ప్రవేశపెట్టాలని యోచిస్తున్నామని అవసరమైతే ఆగస్టులో ఈ చేరకు సభలో బిల్లు తీసుకు రాగలమని మంత్రి పేర్కొన్నారు.

పురపాలక శాఖ పద్దుల పై జరిగిన చర్చకు శ్రీ మాణిక్‌రావు సమాధానమిస్తూ పురపాలక సంఘం పరిపాలన మెరుగుదల, ఆర్థికాభివృద్ధికి శ్రీ సి. నరసింహం సంఘం 178 సిఫారసులను చేసిందని వాటన్నిటిని పూర్తిగా అమలు చేయడానికి సుమారు రు. 16 కోట్ల వ్యయం కాగలదని అన్నారు.

సభాపతి శ్రీ పీడతల రంగారెడి అధ్యక్షస్థానంలో వున్నారు.

మంత్రి సమాధానమిస్తూ పురపాలక సంఘాల ఎన్నికలకు హైదరాబాద్ నగర పాలక సంఘం ఎన్నికలకు వాయిదా వేసిన సందర్భంలో ఎట్టి సంబంధమూ లేదని స్పష్టం చేశారు.

ఢిల్లీ అభివృద్ధి సంస్థ వలె హైదరాబాద్ అభివృద్ధి మండలిని ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు.

పురపాలక సంఘాలలో పరిపాలనా యంత్రాంగాన్ని పటిష్టం చేయాలని ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నట్లు శ్రీ మాణిక్‌రావు వివరించారు.

హైదరాబాద్ పాతబస్తీని నిర్లక్ష్యం చేస్తున్నారనే ఆరోపణలను మంత్రి ఖండించారు.

వరంగల్‌కు దిగువ మనేరు ప్రాజెక్టునుండి నీటి సరఫరా చేసే పథకం పరిశీలన జరుగుతోందని ఆయన చెప్పారు. హైదరాబాద్ మంచినీటి సరఫరా పథకాన్ని మెరుగుపరచడానికి కేంద్ర ప్రభుత్వానికి రు. 7 కోట్లుఖర్చు కాగల పథకాన్ని పంపినట్లు ఆయన తెలిపారు.

జీవితభీమా సంస్థనుండి ఋణం తీసుకుని వివిధ పట్టణాలలో భూగర్భ మురుగుపారుదల పథకాలు పూర్తి చేస్తామని మంత్రి హామీ యిచ్చారు.

బందరు, కాకినాడ రేవుల అభివృద్ధికి ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తున్నదని శ్రీ మాణిక్‌రావు వివరించారు.

కాకినాడలో రెండు జూనియర్ కళాశాలలు

—పౌర సభ అభ్యర్థన

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, జులై 24: కాకినాడ పట్టణంలో వెన్వెంటనే రెండు జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకతను తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెసు వారి ఆధ్వర్యాన ఏర్పాటయిన పౌరసభలో పెక్కురు వివరించారు.

శాసనమండలి సభ్యుడు శ్రీ రేమెళ్ల తిరుపతిరాయుడు అధ్యక్షత వహించారు.

పెక్కు మంది విద్యార్థులు జూనియర్ ఇంటర్మీడియట్ తరగతిలో చేరకోరుతున్నందున పి. ఆర్. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్‌ను వెంటనే జూనియర్ ఇంటర్ నాలుగు సెక్షనులు పునరుద్ధరించవలసిందిగా ఉత్తర్వు చేయాలని విద్యా శాఖను కోరుతూ తీర్మానించారు. కళాశాల హాస్టలులోని జిల్లా విద్యాధికారి కార్యాలయాన్ని ఖాళీ చేసి మరి నాలుగు అదనపు సెక్షనులు ప్రారంభించాలన్నారు. పోస్టుగ్రాడ్యుయేట్ తరగతులు ప్రారంభించాలన్నారు. సగం సెక్షనులు ఇంగ్లీషు బోధనా భాషగా గలిగి ఉండాలన్నారు.

శ్రీ వ్యాలి వెంకట్రావు తీర్మానాన్ని ప్రతిపాదించారు. శ్రీయుతులు బి. కృష్ణమోహన్ ఎం. ఎల్. సి., శ్రీమతి సావిత్రి దేవి ఎం. ఎల్. సి., జగన్నాధరావు, బి. వి. కృష్ణారావు, శ్రీమతి బి. సుబ్బలక్ష్మి, ఏవాం దరాచారి, ఎ. సత్యనారాయణరావు, టి. రామచంద్రరావు, ఎస్. రాధ, జ్యోతులప్పారావు ఎస్. పార్థసారథులు ప్రసంగించారు. దాతలు మంచి ప్రయోజనకర కళాశాలను ప్రారంభించాలన్నారు.

శాసన మండలి సభ్యుని విజ్ఞప్తి

కాకినాడ, జులై 24: కాకినాడ దాని పరిసరాలలోను గల జూనియర్ ఇంటర్మీడియట్ సీట్ల, రద్దీ దృష్ట్యా పి. ఆర్. ప్రభుత్వ కళాశాల ఉన్నత పాఠశాలను జూనియర్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేయాలని కోరుతూ ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేయించాలని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుకు శాసనమండలి సభ్యుడు శ్రీ బి. కృష్ణమోహన్ తంతి యిచ్చారు. ఇండియన్ జూనియర్ కళాశాలను విద్యార్థుల పద్దనుండి విపరాలు వసూలు చేస్తున్నారని తక్షణం జోక్యం చేసుకోవాలని ఆయన కోరారు.

పి. ఆర్. ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ తరగతులు రద్దు చేయడం పట్ల పలువురు ఆందోళన వ్యక్తపరుస్తున్నారు. లీడరకు ఇంటర్మీడియట్ సీట్ల లభ్యం కావడం యిబ్బంది కరంగా ఉంది.

—:o:—

కోజికోడ్, జులై 24 : పాలఘాట్‌లోని గవర్నమెంటు విక్టోరియా కాలేజీ పేరును శ్రీ అరవింద కళాశాలగా మార్పు చేయాలని కేరళ జనసంఘం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

"నినాదాలు, శాసనాలవల్ల సామ్యవాదసమాజస్థాపనదుర్లభం"

మాజీ రైల్వేమంత్రి హనుమంతయ్య ప్రకటన

బెంగుళూరు, జులై 24 : దేశంలో సామ్యవాద సమాజ స్థాపన పట్టి నినాదాలవల్ల, శాసనాల వల్ల సాధ్యం కాదని, లక్ష్యం అనుబంధ పరిశ్రమల వికేంద్రీకరణ ద్వారానే దీనిని సాధించ వీలవుతుందని మాజీ రైల్వే మంత్రి శ్రీ హనుమంతయ్య నొక్కి చెప్పారు.

నినాదాలు, సిద్ధాంతాలు, నేర్పరితనం మాత్రమే మనం ఆధారపడినట్లయితే దేశం పురోగతి చెందదని ఆయన అన్నారు.

మైసూరు లక్ష్య పరిశ్రమల సంఘం, మద్రాసు ఇంజినీరింగ్ కోచ్ ఫ్యాక్టరీ, దక్షిణ రైల్వేల కలిసి సంయుక్తంగా ఏర్పాటు చేసిన రైల్వే పరికరాల ప్రదర్శనకు శ్రీ హనుమంతయ్య ప్రారంభోత్సవం చేశారు. ప్రదర్శనా రంగంపట్ల కొందరికి ప్రతికూల్యం వున్నప్పటికీ దేశంలో ఆ రంగం నిర్వహించవలసిన పాత్ర చాలా వున్నదని, తాను ఈ మాట అంటానని కమ్యూనిస్టులు తమ మీద కోపపడవని ఆయన అన్నారు.

తాను ఇప్పుడు స్వేచ్ఛాజీవి కనుక రాజకీయ, పారిశ్రామిక కార్యకలాపాలలో ప్రముఖ పాత్ర నిర్వహించగలనని ఆయన ప్రకటించారు.

ప్రభుత్వ సంస్థలు, పర్మిట్ పద్ధతి, పారిశ్రామికవేత్తలకు తలవొప్పిగా తయారయి వాటిని ఆయన విమర్శించారు.

రైల్వేలకు అవ

ముఖ్య ప్రకటన

ఎక్స్‌పో పావులారిటీ పోటీ

ఎక్స్‌పో పావులారిటీ పోటీలో చేరి,వందలాది బహుమతులు పొందండి.ఎంట్రీఫీజు లేదు. Mayur Agencies(APD) Jaiganj, Aligarh

ఉబ్బసమునకు కొండమూలిక

ఉదయగిరి కొండమూలికతో ఉబ్బసము యిస్నోఫీలియ పూర్తిగా పోగొట్టుకోండి. 25—7—72 ఏలూరు—మహంత మహిళ్. 26—7—72 విజయవాడ — బృందావన్. 27—7—72 గుంటూరు—ఉడిపి శ్రీకృష్ణ భవన్. డాక్టరు ఎ. పురుషోత్తంరావు, వెల్లూరు 2

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
నోటిఫికేషన్

1972—73 సంవత్సరమునకు యీ క్రింది కొత్తబిందు ప్రకటనలు పొందు దరఖాస్తులు అందుకొనుటకు నిర్ణయింపబడిన ఆఖరు తేదీ అక్టోబరు 31.7.1972 గా నిర్ణయింపబడినది.

ఇన్స్టిట్యూషన్ పేరు	కోర్సు పేరు
1. గవర్నమెంటు స్పెషల్ ఇన్స్టిట్యూట్, కొత్తపేట, మరియు గవర్నమెంటు పాలిటెక్నిక్ ఫర్ ఉమన్, కాకినాడ లో గుంటూరుతోనూ రాష్ట్రములందలి ప్రభుత్వ పాలిటెక్నిక్కులన్నింటియందు.	ఇండో—యు. యస్.ఎస్.ఆర్. క్రెడిట్ అగ్రిమెంటులోగల హైదరాబాద్ గవర్నమెంటు పాలిటెక్నిక్‌లను తోడిందబడు ఎలెక్ట్రికల్ ఇంజనీరింగు ఎలెక్ట్రానిక్స్ మాడల్ తిప్పుటా కొత్తులతో పాటు వెరి ఒక్కొక్క ఇన్స్టిట్యూషన్‌లను తోడిందబడు అన్ని కోర్సుల.
2. కాకినాడ ఆంధ్రోదయం, ఆకుంబరూరు.	ఇంజనీరింగునందు సివిల్ గ్రామీణాభివృద్ధి కోర్సు.

డైరక్టరు అఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్ : హైదరాబాద్.

హైదరాబాద్

శ్రీ అరవింద శతజయంతి ఉత్సవ రాష్ట్రసంఘం ఈ నెల 18న హైద్రాబాద్‌లో సమావేశమైన దృశ్యం

కొత్త జిల్లా కలెక్టర్లు నిక్సన్, తనాకా
అధినాయక సభ

ఆగస్టు 31న హవాయ్‌లో ఏర్పాటు : చైనాతో సంబంధాలపై చర్చ జరిగే సూచన

టోక్యో, జులై 24 : తాము ఇచ్చేసలహాలో అమెరికా అధ్యక్షుడు నిక్సన్‌ను కలుసుకున్నప్పుడు చైనాపట్ల అమరికం పై విధానం గురించి చర్చించగలమని జపాన్ ప్రధాని తనాకా నేడిక్కడ చెప్పారు.

నిక్సన్, తనాకాల మధ్య హవాయ్ ద్వీపంలో ఆగస్టు 31న, సెప్టెంబరు ఒకటవ తేదీన అధినాయక స్థాయి సమావేశాలు జరుగుతాయని టోక్యో, వాషింగ్టన్‌లలో నేటి ఉదయం ప్రకటించారు.

పంచశీలను తాము ఆమోదిస్తున్నామని, అంతేగాక జపాన్—చైనాల మధ్య మామూలు సంబంధాల పునరుద్ధరణకు చైనా ప్రకటించిన మూడు సూత్రాలను తాము అర్థం చేసుకున్నామని శ్రీ తనాకా పేర్కొన్నారు.

1954లో బాండుంగ్‌లో చైనా, భారత్‌ల మధ్య పంచశీల ఆమోదించబడి సంయుక్త ప్రకటనలో పెల్లడించబడింది.

చైనా ప్రకటించిన మూడు సూత్రాలు : చైనా ప్రజారిపబ్లికే ఒక్కటే చైనీస్ ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్నది. తైవాన్ చైనాలో విడదీయరానిఅంతర్భాగం. 1952లో జపాన్, తైవాన్‌ల మధ్య కుదిరిన శాంతి ఒప్పందాన్ని రద్దు చేయాలి. ఈ మూడు సూత్రాలను జపాన్ ప్రభుత్వం అర్థం చేసుకున్నదని, చైనాతో మామూలు సంబంధాలు నెలకొల్పుకొనడం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన లిబరల్ డెమొక్రాటిక్ పార్టీ ఉపసంఘం సమావేశంలకి శ్రీ తనాకా చెప్పారు.

ఈ సమావేశానికి విదేశాంగ మంత్రి మసయోషి ఒహిరాతో సహా 130 మంది పార్లమెంటు సభ్యులు హాజరైనారు.

సెప్టెంబరు 10వ తేదీలోగా చైనాతో సంబంధాల విషయమై జపాన్ ప్రభుత్వం అధికార పార్టీ ఆమోదాన్ని పొందవచ్చునని భావిస్తున్నారు. శ్రీ తనాకా ఈ ఏడాది ముగిసేలోగా పెకింగ్ వెళ్లనున్నారు.

హవాయ్ అధినాయక సమావేశంలో తనాకా నిక్సన్‌ను కలుసుకున్నప్పుడు అమెరికా—జపాన్ సంబంధాలు, అంతర్జాతీయ సమస్యలపై కూడా చర్చిస్తారు.

పాకిస్తాన్‌లో ప్రజలచేత ఎన్నుకోబడే అధ్యక్షుడు

భావి రాజ్యాంగంలో వీలు : పార్లమెంట్ ఉభయసభల ఏర్పాటుకు కూడా అవకాశం

న్యూఢిల్లీ, జులై 24 : పాకిస్తాన్‌లో భవిష్యత్తులో ఏర్పడే రాజ్యాంగం ప్రకారం ప్రజలచేత ఎన్నుకోబడే అధ్యక్షుడు ఉంటాడు. పార్లమెంటు ఉపయ సభలో ఏర్పడతాయి. కేంద్ర మంత్రివర్గం దిగువ సభకు జవాబుదారీ అవుతుంది. ఈ విషయాన్ని పాకిస్తాన్ కేంద్ర న్యాయశాఖా మంత్రి శ్రీ ఎం. ఏ. ఖషూరీ నిన్న లాహోర్‌లో న్యాయవాదుల సంఘం సమావేశంలో మాట్లాడినప్పుడు పై విషయాలు చెప్పినట్లు రేడియో పాకిస్తాన్ నేడు తెలియ జేసింది.

అయితే రాజ్యాంగ రచనా సంఘం తుది నిర్ణయాన్ని ఇంకా గైకొనలేదని, స్థూలమయిన సమిష్టి అభిప్రాయాన్ని బట్టి తాను పై విధంగా చెప్పానని శ్రీ ఖషూరీ అన్నారు.

రాజ్యాంగ విద్రోహ చర్యలను దేశద్రోహ చర్యలుగా పరిగణించి నేరస్తులకు మరణ శిక్షలను విధించాలని ఒక నిర్దిష్టమయిన సూచన వచ్చినదని ఆయన వెల్లడించారు. ఇలాంటి చర్య దుందుడుకు శక్తులకు మంచి పందుగా పని చేయగలదని ఆయన అన్నారు.

న్యాయ వ్యవస్థ స్వతంత్ర మయినదిగా వుండాలని ప్రభుత్వం భావిస్తోందని ఆయన చెప్పారు.

ఖన్నా బంగారు పతకాన్ని గెలుచుకున్న శ్రీ ఆర్. నాగరాజరావు. కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ ఆయనకు బహూకరించారు.

కలకత్తాలో 24 గురు ఉగ్రవాదుల అరెస్టు

కలకత్తా, జూలై 24 : ఉగ్రవాదులుగా అనుమానించబడుతున్న 24 మందిని నేడు నగరంలోని వివిధ ప్రాంతాలలో అరెస్టు చేసినట్లు, కలకత్తా పోలీసు గూడచారిశాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీ దేవీరాయ్ విలేకరులకు తెలియజేశారు.

జులై 18, 19తేదీలలో ఇద్దరు పోలీసుల హత్య జరిగిన దరిమిలా, నక్సలైట్ నాయకుడు చారుమజుందార్ అరెస్టు దరిమిలా రాష్ట్రంలో అరెస్టయిన వారి సంఖ్య 284కి పెరిగింది.

ఉ. వియత్నాంలో వరదల ద్వారా జననష్టం : అమెరికా ప్రయత్నం
— చైనా ఆరోపణ

హాంగ్‌కాంగ్, జులై 24 : ఉత్తర వియత్నాంలో వరదలను సృష్టించి, తద్వారా జన నష్టాన్ని కలుగజేసే ఉద్దేశంతో అక్కడి ఆనకట్టలపైనా, నీటి పారుదల ప్రాజెక్టులపైనా అమెరికా బాంబింగ్ జరుపుతోందని చైనా నిన్న ఆరోపించింది.

ఉత్తర వియత్నాంలోని ఆనకట్టలను, నీటి పారుదల ప్రాజెక్టులను, కరకట్టలను అమెరికా సామ్రాజ్యవాదులు పనికట్టుకొని ధ్వంసం చేస్తున్నారని సదైనా వార్తాసంస్థ పేర్కొన్నది.

కరకట్టలను, ఆనకట్టలను మరమ్మతు చేస్తున్న అహాయకులయిన ప్రజలపై కూడా అమెరికా విమానాలు బాంబింగ్ జరుపుతున్నాయని వార్తా సంస్థ తెలియ జేసింది.

అమెరికా సామ్రాజ్యవాదులు చేస్తున్న నికృష్టమయిన నేరాలు వియత్నాం ప్రజలలోనే, ప్రపంచంలోని ఇతర ప్రాంతాల ప్రజలలోను ఆగ్రహాన్ని కలుగజేస్తున్నాయని, అమెరికా సామ్రాజ్యవాదుల బాంబింగ్ మూలంగా ఏరోచిత వియత్నాం ప్రజలు ఎన్నటికీ లొంగిపోరని వార్తా సంస్థ స్పష్టం చేసింది.

హనోయ్ శివార్లపై బాంబింగ్

సైగాన్, జూలై 24 : సైనిక గిడ్డంగులు వున్న ప్రాంతాలపై బాంబింగ్ జరపడం కోసం అమెరికా విమానాలు నిన్న హనోయ్ శివార్లపై దాడులు జరిపాయని అమెరికా సైనిక ప్రతినిధి ఇక్కడ తెలియజేశారు. ఈ విమానాలు చోదిత బాంబులను ఉపయోగించాయని ఆ ప్రతినిధి చెప్పారు.

ఇదిలా వుండగా అమెరికా యుద్ధ విమానాలు హనోయ్‌లోని జనావాసాలపై రాకెట్లను ప్రయోగించాయని, అనేకమంది పౌరులు మరణించారని, ఉత్తర వియత్నాం వార్తాసంస్థ ఆరోపించింది. నిన్న ఆరు అమెరికన్ యుద్ధ విమానాలను కూల్చివేయడం జరిగినట్లు ఆ సంస్థ తెలియజేసింది.

దక్షిణ వియత్నాంలో క్వాంగ్‌త్రీ, హ్యూనగరాల మధ్య అతిక్రమయిన రహదారిని దిగ్బంధం చేసిన కమ్యూనిస్టు దళాలు మొన్న రాత్రి అక్కడ నుంచి తప్పుకోవడంలో దక్షిణ వియత్నాం సేనలకు చెందిన ట్రక్కులు ముందుకు పోవడానికి వీలయింది.

నిన్న ఉదయం హనోయ్‌పై అమెరికా యుద్ధవిమానాలు 20సార్లు దాడులు జరిపాయి.

—:o:—

సూపర్‌బజార్ సిబ్బంది కరువుభత్యం పెంపు

విజయవాడ, జులై 24 : విజయవాడ సూపర్‌బజార్ 'విజయకృష్ణ' సిబ్బందికి నెలవారీ జీతాన్ని రు. 10 నుంచి 30 దాకా కరువుభత్యాన్ని పెంచారు. అంతేగాక విజయవాడ కో—ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్స్‌లో ఉద్యోగుల వర్గీకరణను 14 నుంచి 5 తరగతులకు తగ్గించారు. మంచి లాభాలలో పనిచేస్తున్న "విజయకృష్ణ" సూపర్‌బజార్ తరపున జాతీయ రక్షణ నిధికి రు. 10 వేలు అందజేయాలని, విజయవాడ కళాశాలల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రశంసాపత్రాలుగా పేరిట నెలకాలు ఇవ్వాలని కూడా పాలకవర్గంవారు నిర్ణయించుకున్నారు.

జీవిత భీమాసంస్థ "మండలాల" రద్దు

విజయవాడ సభలో జోసెల్ మేనేజర్ శ్రీ జె. మాత్తాన్ సమర్థన

విజయవాడ, జులై 24 : జీవిత భీమా సంస్థ దక్షిణ మండలం మేనేజరు శ్రీ జె. మాత్తాన్ (మద్రాసు) నేటి ఉదయం మచిలీపట్నం డివిజన్ బ్రాంచి మేనేజర్ల సమావేశంలో మాట్లాడుతూ జీవిత భీమా సంస్థ పరిపాలనా యంత్రాంగ వికేంద్రీకరణ ఉద్యోగాలను వివరించారు. జోసెల్ కార్యాలయాలు క్రమేపీ రద్దు కాగలవని, ఆ విధంగా అవటం చాలా మంచిదని ఆయన సమర్థించారు. అక్టోబరు మాసంనాటికి మద్రాసు జోసెల్ కార్యాలయం బొంబాయికి పోగలదని చెప్పారు. ఎల్. ఐ. సి. బ్రాంచీలున్న చోట భవనాల సంగతి ఆటుంచి మొదట స్థల సేకరణ చేయటానికి కృషి చేయమని బ్రాంచి మేనేజర్‌లకు శ్రీ మాత్తాన్ సూచించారు.

మచిలీపట్నం సీనియర్ డివిజనల్ మేనేజర్ శ్రీ ఎన్. టి. రాజు జోసెల్ మేనేజర్‌కు స్వాగతం చెపుతూ తమ డివిజన్‌లోని జీవిత భీమా ప్రగతిని వివరంగా తెలియజేశారు.

పరిపాలనా వికేంద్రీకరణవల్ల, వెంట వెంటనే కార్యాలయోద్యోగులు పాలసీదార్ల కేసుల పట్ల శ్రద్ధ చూపటంవేత పాలసీదార్లలో సంస్థపై నమ్మకము, పెరుగుతుంది, కొత్త పాలసీదారు పెరుగుతారు అని ఆయన ఉద్ఘాటించారు. వికేంద్రీకరణ ప్రారంభపైనాక ఉదాహరణకు జూన్ మాసంలో మచిలీపట్నం డివిజన్ రికారు సంఖ్యలో 2వ్వయిములు" చెల్లించిందని చెప్పారు. పోతే ఈ డివిజన్‌లోని మచిలీపట్నం, విశాఖ యూనిట్‌లలో 91 కార్యాలయాలు 9 లక్షలకన్నా తక్కువ వ్యాపారం చేసినవి వుండటం శోచనీయమని, పీరంతా ఈ ఏడాది 75 శాతం వీలైతేమా నూటికి నూరు పాళ్ళు తమ వ్యాపారాన్ని ఎక్కువ చేయాలని ఆయన హెచ్చరించారు.

డివిజన్‌లోగల 11 బ్రాంచీ మేనేజర్‌లు, ఇతర అధికారులు ఈ సమావేశానికి హాజరైనారు.

—:o:—

రైలు తప్పిన శాసనసభ్యులు

పూనాలో యువజన కాంగ్రెస్ కార్యకర్తల ఘెరావో ఫలితం

పూనా, జులై 24 : మహారాష్ట్ర శాసనసభలో పూనా ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ముగ్గురు కాంగ్రెసు సభ్యులను యువజన కాంగ్రెస్ కార్యకర్తలు నేడు పూనా రైల్వేస్టేషన్‌లో ఘెరావో చేసి, వారిని రైలు ఎక్కనీయలేదు.

గత వారంలో పూనా మేయర్ పదవికి జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ అధికార అభ్యర్థికి వ్యతిరేకంగా వోటు చేసిన కాంగ్రెసు అభ్యర్థి వోటుమికి కారకులయిన కాంగ్రెస్ కార్పొరేటర్లపై కఠిన చర్య తీసుకోవాలని కోరుతూ ఈ ఘెరావో జరిగింది. కార్పొరేషన్‌లో పార్టీకి మెజారిటీ వున్నప్పటికీ కాంగ్రెస్ అభ్యర్థి వోడిపోయాడు.

కాంగ్రెస్ శాసనసభ్యులు శ్రీమతి లీలావతి మర్టంట్, శ్రీ శివాజీరావు దియోరే, శ్రీ టి. డి. హెన్‌జాడేలు నేటి ఉదయం డెక్కన్ క్వీన్ ఎక్స్‌ప్రెస్‌లో బొంబాయి వెళ్ళడానికి గాను స్టేషన్‌కు వచ్చినప్పుడు యువజన కాంగ్రెస్‌కార్యకర్తలు వారిని చుట్టుముట్టారు. శాసనసభ సమావేశంలో తాము పాల్గొనవలసి వున్నదని, అందుచేత తమను వెళ్ళనీయవలసిందని శాసనసభ్యులు ప్రాధేయ పడ్డారు. కాని యువజన కాంగ్రెస్ వాదుల వినాదాల మధ్య శాసనసభ్యులు చెప్పినది వినబడలేదు. ఈ లోగా రైలు వెళ్ళిపోయింది.

తిరువేంద్రం, జూలై 24 : ఎర్నాకులం—తిరువేంద్రం రైలుమార్గం 220 కిలోమీటర్ల పొడవున జంట రైలు మార్గం వేయడం మూడేళ్లలోపూర్తి కాగలదని ఈ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ శ్రీ అన్వర్ వర్గీస్ విలేకరులకు చెప్పారు. దీనికి ఖర్చు రు 3న్నర కోట్లు.

మద్రాసు ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు

న్యూఢిల్లీ, జూలై 24 : 1972 జూలై 1 నుండి 1972 సెప్టెంబరు 30వ తేదీ వరకు భారత ప్రభుత్వం యీ క్రింది వారిని కేంద్ర ఫిలిం సెన్సార్‌బోర్డు మద్రాసు సలహా సంఘ సభ్యులుగా తిరిగి నియమించింది.

శ్రీమతి మాలతీచందూర్, శ్రీ టి. నీలకంఠన్, శ్రీమతి పొందర కైలాసం, శ్రీ పాకాల సూర్యనారాయణరావు, శ్రీఅహమ్మద్ యూసఫ్ కొకన్, శ్రీ ఎం. గోవిందన్, శ్రీమతి సి. ఎస్. మీనాక్షిఅమ్మ, శ్రీ పి. వి. చలపతీశ్వరరావు, ప్రొ. మరియప్పభట్, శ్రీమతి వెంకటేశ్వర్లాల్ జాదవ్, శ్రీ పి. కె. రామలింగం, శ్రీ జి. వరదప్ప, శ్రీమతి ఆర్. మువర్ణ, శ్రీమతి అమ్ము స్వామినాథన్, శ్రీమతి వి. వి. భగీరథి, శ్రీమతి బెర్త్‌లోనో, శ్రీమతి హేమలతా ఆంజనేయులు, శ్రీ సి.ఆర్. శర్మ, శ్రీమతి ఇందిర, డి.కోటారి, శ్రీ పి. ఎస్. శ్రీనివాస, శ్రీమతి రాజేశ్వరిగాంధారి, శ్రీమతి పద్మిని అచ్యుతమీనన్, శ్రీమతి ఎస్. ఎస్. మణి, డా. ఎస్. విజయలక్ష్మి, శ్రీమతి లీలా పార్థసారథి, కుమారి పి. శాంతాబాయ్, శ్రీమతి ఎం. లీలావతి, శ్రీమతి సరోజినీ వరదప్పన్, శ్రీమతి రోహిణి కృష్ణచంద్ర, డా. (కుమారి) సి. ఎం. లీలావతి, శ్రీమతి సారా సయ్ద్ యూసఫ్.

కాకినాడ వోరియంటల్ హైస్కూలు విద్యార్థుల ఇబ్బంది

కాకినాడ, జూలై 24 : కాకినాడ జిల్లా పరిషత్ వోరియంటల్ ఉన్నత పాఠశాలలో పబ్లిక్ పరీక్షకు హాజరయిన 21 మంది విద్యార్థులలోను 18 మంది ఉత్తీర్ణులయారు. వారిలో ముగ్గురికి మొదటిశ్రేణి అభించింది. అయితే వారికి యింతవరకు మార్కుల జాబితా అభ్యం కాలేదు. ఇంటర్మీడియట్‌లో చేర్చుకోవడానికి దరఖాస్తులు తీసుకునే గడువు కూడా పూర్తయిందని తెలుస్తున్నది.

వారి దరఖాస్తు ఫారములు స్వీకరించి ప్రతిభనుసరించి సీట్లు యిచ్చే విధంగా ఉత్తరువు చేయించాలని శ్రీ మర్క అప్పయ్య శాస్త్రి కోరుతున్నారు.

అశ్వద్ధరావు మృతి

అనంతపురం, జులై 24: ప్రఖ్యాత తెలుగు, కన్నడ కవి శ్రీ ఒలుగోడు అశ్వద్ధరావు రాయదుర్గం తాలూకా ఒలుగోడు గ్రామంలో 19వ తేదీన మరణించారు.

అనంతపురంలో ప్రభుత్వ డ్రయివర్ల కాలనీ
ఉపముఖ్యమంత్రి శ్రీ సుబ్బారెడ్డిచే ప్రారంభం

("స్వకీయ విలేఖరి")

అనంతపురం, జూలై 24 : ప్రభుత్వ డ్రయివర్ల కాలనీకి ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. 88 గృహాలు గల యీ కాలనీ రాయలసీమ అభివృద్ధి బోర్డు కార్యదర్శి విన్సెంట్‌ఫెర్రర్ ఆయిదునెలలో నిర్మించారు. అమెరికన్ సాంఘిక సేవా సంస్థ సి. ఎ. ఎస్. ఎ. వారు సహాయం చేశారు. మూడుఎకరాల విస్తీర్ణం ప్రభుత్వ భూమిలో ఈ కాలనీ నిర్మాణం జరిగింది. భారతదేశంలో ఇలాంటిది ఇదే మొదటి కాలనీ.

ఫెర్రర్ సేవలను ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ప్రశంసించారు. మంచి పనులు చేస్తున్న ఆయనను గూర్చి మనుర్వనుస్తున్నదని, హిందువులను, హరిజనులను క్రైస్తవులుగా మారుస్తున్నారన్న ఆరోపణ ఆధారరహితమైనదని అన్నారు.

కర్నూలులో కూడా యిలాంటి కాలనీ ఆయన నిర్మించగలరన్నారు. ఆశాభావాన్ని వ్యక్త పరచారు. డ్రయివర్ల సంఘం అధ్యక్షుడు శ్రీ జీవితేశ్వరరావును కూడా అభినందించారు.

శాసన సభ్యుడు శ్రీ వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. ఫెర్రర్ కార్యక్రమాలను తాము చూస్తున్నామని పరాంతీకరణ తమకు తెలియరాలేదని ఆయన సేవలను అందరు ప్రశంసిస్తున్నారని శ్రీ వెంకటరెడ్డి అన్నారు.

రాణిపేట పాలబస్తీలో మురికి వాడలలో నివసించే వారికోసం 600లు గృహాలు నిర్మించే కార్యక్రమాన్ని ఫెర్రర్ చేపట్టారన్నారు.

కాలనీకి నీటివసతులు, విద్యుత్ దీపాలు అప్పించిన వసేందిగా ఉపముఖ్యమంత్రికి సమర్పించిన వినతి పత్రంలో శ్రీ జీవితేశ్వరరావు కోరారు. ఈ విషయంలో పురపాలక సంఘంచేయు కలిగినదంతా చేస్తుందని దీని ముఖ్యమంత్రి అన్నారు.

శ్రీ ఫెర్రర్ తరపున శ్రీమతి ఫెర్రర్ సందు సమర్పణ చేశారు.

తాడిపత్రిలో భూమి తనఖా బ్యాంకు భవనం

తాడిపత్రిలో భూమితనఖా బ్యాంకు భవనానికి ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. బ్యాంకు అధ్యక్షుడు శ్రీ జి. సి. నాగిరెడ్డి స్వాగతం చెప్పారు.

రాష్ట్రభూమి తనఖా బ్యాంకు అధ్యక్షులు శ్రీ చంద్రశేఖరరెడ్డి ఉత్సవ సభకు అధ్యక్షత వహించారు.

భూమి అభివృద్ధి బ్యాంకుగా పేరు మార్చవలసి వేలవాలని శ్రీ సుందేకంటి వెంకటసుబ్బయ్య సూచించారు.

నిజాంనవాబు ప్రాసాదం కొనుగోలు ప్రతిపాదన

గవర్నర్ ఆపించాలని ప్రతిపక్షాల విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 24 : రాష్ట్ర ప్రభుత్వ ప్రేరణపై గృహనిర్మాణ మండలి 40 లక్షల రూపాయలు ఇచ్చి నిజాం నవాబు ప్రాసాదాన్ని, స్థలాన్ని కొనాలని అనుకుంటున్నట్లు, తమకు వర్తమానం వచ్చిందని, పట్టణాలలో గరిష్ఠపరిమితి పథకం సంబంధంలో గవర్నర్‌గారు ఈ వ్యవహారంలో జోక్యం చేసుకుని దాన్ని ఆపు చేయాలని కొత్త చట్టం వచ్చాక చట్టాన్ననుసరించి వ్యవహరించ వచ్చునని ప్రతిపక్ష నాయకులు గవర్నర్ శ్రీ ఖండూభాయ్‌దేశాయ్‌కి ఒక విజ్ఞప్తి పంపించారు.

దానిపై సర్వశ్రీ శ్రీ ఎస్. శ్రీనివాసులు రెడ్డి, సుల్తాన్ సలాబుద్దీన్ ఒవాసి, శ్రీ ఎ. శ్రీరాములు, ఎస్. వోంకార్, బి. రత్నసభాపతి, కె. రంగదాసు, జె. ఈశ్వరీబాయి, వేముల పల్లి శ్రీకృష్ణ సంతకం చేశారు.

ఆలాగే 1972 జనవరి ఒకటవ తేదీ నుంచి శాసన సభలకు ప్రభుత్వ న్యాయవాదుల అనర్హతల తొలగిస్తూ ప్రజాప్రతినిధుల చట్టాన్ని సవరించడానికి రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన బిల్లు ఒక్క వ్యక్తి శ్రీమతి జయప్రద అనర్హత తొలగించడానికి తెచ్చినదనీ, శాసన సభ్యులు ఆమోదించిన ఆ బిల్లుకు గవర్నరు తమ ఆమోదాన్ని ఇవ్వరాదని కూడా ప్రతిపక్ష నాయకులు గవర్నర్‌కు పరోక్ష విజ్ఞప్తిని ఇచ్చారు.

అనంతపురంలో ప్రభుత్వ డ్రయివర్ల కాలనీ

ఉపముఖ్యమంత్రి శ్రీ సుబ్బారెడ్డిచే ప్రారంభం

("స్వకీయ విలేఖరి")

అనంతపురం, జూలై 24 : ప్రభుత్వ డ్రయివర్ల కాలనీకి ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. 88 గృహాలు గల యీ కాలనీ రాయలసీమ అభివృద్ధి బోర్డు కార్యదర్శి విన్సెంట్‌ఫెర్రర్ ఆయిదునెలలో నిర్మించారు. అమెరికన్ సాంఘిక సేవా సంస్థ సి. ఎ. ఎస్. ఎ. వారు సహాయం చేశారు. మూడుఎకరాల విస్తీర్ణం ప్రభుత్వ భూమిలో ఈ కాలనీ నిర్మాణం జరిగింది. భారతదేశంలో ఇలాంటిది ఇదే మొదటి కాలనీ.

ఫెర్రర్ సేవలను ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ప్రశంసించారు. మంచి పనులు చేస్తున్న ఆయనను గూర్చి మనుర్వనుస్తున్నదని, హిందువులను, హరిజనులను క్రైస్తవులుగా మారుస్తున్నారన్న ఆరోపణ ఆధారరహితమైనదని అన్నారు.

కర్నూలులో కూడా యిలాంటి కాలనీ ఆయన నిర్మించగలరన్నారు. ఆశాభావాన్ని వ్యక్త పరచారు. డ్రయివర్ల సంఘం అధ్యక్షుడు శ్రీ జీవితేశ్వరరావును కూడా అభినందించారు.

శాసన సభ్యుడు శ్రీ వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. ఫెర్రర్ కార్యక్రమాలను తాము చూస్తున్నామని పరాంతీకరణ తమకు తెలియరాలేదని ఆయన సేవలను అందరు ప్రశంసిస్తున్నారని శ్రీ వెంకటరెడ్డి అన్నారు.

రాణిపేట పాలబస్తీలో మురికి వాడలలో నివసించే వారికోసం 600లు గృహాలు నిర్మించే కార్యక్రమాన్ని ఫెర్రర్ చేపట్టారన్నారు.

కాలనీకి నీటివసతులు, విద్యుత్ దీపాలు అప్పించిన వసేందిగా ఉపముఖ్యమంత్రికి సమర్పించిన వినతి పత్రంలో శ్రీ జీవితేశ్వరరావు కోరారు. ఈ విషయంలో పురపాలక సంఘంచేయు కలిగినదంతా చేస్తుందని దీని ముఖ్యమంత్రి అన్నారు.

శ్రీ ఫెర్రర్ తరపున శ్రీమతి ఫెర్రర్ సందు సమర్పణ చేశారు.

తాడిపత్రిలో భూమి తనఖా బ్యాంకు భవనం

తాడిపత్రిలో భూమితనఖా బ్యాంకు భవనానికి ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. బ్యాంకు అధ్యక్షుడు శ్రీ జి. సి. నాగిరెడ్డి స్వాగతం చెప్పారు.

రాష్ట్రభూమి తనఖా బ్యాంకు అధ్యక్షులు శ్రీ చంద్రశేఖరరెడ్డి ఉత్సవ సభకు అధ్యక్షత వహించారు.

భూమి అభివృద్ధి బ్యాంకుగా పేరు మార్చవలసి వేలవాలని శ్రీ సుందేకంటి వెంకటసుబ్బయ్య సూచించారు.

ఏజెంట్లు కావలెను

ఈ క్రింద పూర్తిలో ఆంధ్రపత్రిక దినపత్రిక, సచిత్ర వార పత్రిక మరియు భారతి అమ్మి వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండర్లు కావలెను.

ఊరు	జిల్లా
పాలకొండ	శ్రీకాకుళం
కూచిపూడి	కృష్ణా

మేనేజరు, ఆంధ్రపత్రిక.

మిలిటరీ ఇంజినీర్ సర్వీసెస్

విశాఖపట్నంవద్ద కంబైండ్ ఎక్విప్‌మెంటు డిపోకు స్టోరేజిషెడ్డు నిర్మాణమునకు టెండర్లు జారీ చేయుటకుగాను కమాండర్ వర్క్స్ ఇంజనీర్స్ (ప్రాజెక్టు) విశాఖపట్నంవారు 3—8—1972 వరకు దరఖాస్తులను కోరుతున్నారు. అంచనా విలువ రు. 2.9 లక్షలు. వివరములకు 26—7—1972 తేదీ ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి.

eavp 683 (455)/72

కావలెను

ఆంధ్రప్రదేశ్‌లోమున్న ఒక పెద్ద పంచదార మిల్లులో పనిచేయుటకు భవన నిర్మాణము అందు మరమ్మత్తులయందు రోడ్లు పనులు వగైరాలయందు 2 నుండి 3 సంవత్సరములకు తక్కువ కాని అనుభవము కల L. C. E. అభ్యర్థులమండిదరఖాస్తులు కోరబడుచున్నవి. పై అర్హతలు కల రిటైర్డ్ సూపర్‌వైజర్లు కూడా దరఖాస్తులు పంపవచ్చును.

పై ఉద్యోగమునందు అభిలాషకలవారు దరఖాస్తుల వారియొక్క వయస్సు, అనుభవము, విద్యార్హతలు, వారికి కావలసిన జీతము మొదలగు వివరములతో 10—8—1972వ తేదీలోగా C/o బాక్సు నెం. 2124 ఆంధ్రపత్రిక, విజయవాడ—3. కు పంపవచ్చును.

సి. పి. డబ్ల్యుడి. మద్రాసు

మద్రాసు, అవడవద్ద సి. ఆర్. పి. ఎస్. కాంపనందు నివాస గృహముల నిర్మాణము—సబ్ హెడ్ : 3 నెంబర్లు టైపు V క్వార్టర్లు, బిల్డింగ్ వర్కస్, ఇంటర్నల్ వాటర్ వర్కులు, శానిటరీ ఏర్పాట్లతో సహా నిర్మించుట నిమిత్తం 4—8—72 వరకూ సీలువేసిన టెండర్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, మద్రాసు సెంట్రల్ డివిజన్ నెం. II, సి. పి. డబ్ల్యు. డి. మద్రాసు—6 వారు కోరుతున్నారు. అంచనా విలువ రు. 1,42,777— టెండరు ఫారములు రు. 10+ సే. టా చెల్లించి 2—8—1972 వరకు పొందవచ్చును. వివరములకు 26—7—1972 తేది ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవచ్చును.

davp 635 (651)/72

సి. పి. డబ్ల్యుడి. మద్రాసు

ఈ క్రింద వివరించిన పనులకు. 10—8—72 వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, పబ్లిక్‌వర్క్సు డివిజన్, సి. పి. డబ్ల్యు. డి. శాస్త్రిభవన్, మద్రాసు—6 వారు సీలు వేసిన టెండర్లు కోరుతున్నారు.

(1) తిమ్మంచర్లవద్ద క్రాష్ ప్రోగ్రాము క్రింద 5000 మె. టన్ల కెపాసిటీగల ఆహార ధాన్యముల గిడ్డంగి నిర్మాణము—5 వ దశ అంచనా విలువ రు. 2,80,830/—

(2) బిక్కిచోలువద్ద క్రాష్ ప్రోగ్రాము క్రింద 10,000 మె. టన్ కెపాసిటీగల ఆహార ధాన్యముల గిడ్డంగి నిర్మాణము 5 వ దశ. అంచనా విలువ రు. 6,10,684/—

టెండరు ఫారము ఖరీదు సెట్టు 1 కి రు. 15/— మరియు సేల్సుటాక్సు అదనము. టెండరుఫారములు 8—8—72 వరకు పొందవచ్చును.

వివరములను 19—7—72 తేది ఇండియన్ ట్రేడ్ జర్నల్‌నందు చూడవచ్చును.

davp 635 (649)/72

VII వ అదిషనల్ సివిల్ జడ్జి కోర్టు, మద్రాస్.

O. S. No. 7284 of 1971

వాది : కే. సి. కొఠారి.

ప్రతివాది : కోటియ చౌదరి.

కోటియ చౌదరి, కొనియెడు గ్రామం (పి. ఒ.) ఒంగోలుతాలూకా, గుంటూరుజిల్లా.

రు. 6500 లను నీవద్దనుండి రాబట్టుకొనుటకై వాది దీనిపైన దాఖలు చేసియున్న పై దావా నివారణ నిమిత్తము మద్రాసు 7 : అసిస్టెంటు టి సివిల్ జడ్జి వద్ద తేది 31—7—1972 నకు వాయిదా వేయబడియున్నది. ఆ తేదిన

కక్షతో వ్యవహరిస్తే ప్రత్యేక ఆంధ్ర ఉద్యమం

రాష్ట్రప్రభుత్వ వైఖరిపై శాసనసభ్యుని విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 24: విద్యుచ్ఛక్తి ఉత్పత్తిలో కోస్తా ప్రాంతాన్ని ప్రభుత్వం పక్షపాతంగా చూస్తోందని కోస్తా వారు చిన్న దమ్మలు కారని ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి మొన్న శాసనసభలో విద్యుచ్ఛక్తి శాఖ ముద్రణ శాఖల పద్దుపై మాట్లాడుతూ చెప్పారు.

తెలంగాణా ప్రాంతాన్నే బాగుచేసుకోవాలనే కాంక్ష వుంటే ఆ ప్రాంతాన్ని వేరు చేసుకుని ఏలుకోమనిముఖ్యమంత్రిని కోరుతున్నామన్నారు.

శ్రీ శ్రీనివాసులురెడ్డి ఆంధ్రులనువివక్షత చేసేబదులు వేరు పోనివ్వండని చెప్పారు. తమను ప్రత్యేక రాష్ట్రవాదిగా ముఖ్యమంత్రి ముద్ర వేశారని , ఆయన ఆంధ్ర అంటే వెలి భావంతో ఉన్నవారుగా తాము చెబుతున్నామని తెలిపారు.

తెలుగుజాతి ఏకయిక ఆదువడము మంత్రి వర్గంలో వుండి ఆంధ్ర ప్రాంతానికి అన్యాయం జరుగుతూ వుంటే మంత్రివదనికి భంగం వస్తుందనే దృష్టితో కోస్తాలో ఏమి ఏమి జరుగక పోయినా కమిన్నాస్తగా పొరుకొన్నందుకు శ్రీ రెడ్డి గర్జించారు.

ఆంధ్రప్రాంతంనుండి ఉద్యమం రావడానికి ప్రభుత్వమే వ్యవహరిస్తున్నదని, ప్రభుత్వం తెలంగాణా పక్షపాతంతో ఆంధ్రప్రాంతంపై కక్షతో వ్యవహరిస్తే ప్రత్యేకఆంధ్ర ఉద్యమం రాక తప్పదని హెచ్చరించారు.

నెల్లూరు వరకు ఒక కొత్త స్తంభాన్ని నాట లేదని, నెల్లవారు నల్లవారిని అసహ్యించుకున్నట్లు, ఆంధ్రప్రాంతాన్ని అసహ్యించుకుంటున్నారా అని అడిగారు.

1972—73 లో 1012 గ్రామాలకు విద్యుచ్ఛక్తి యిస్తే, కోస్తాలో ఒక్కవూరుకు కూడా యివ్వలేదని నెల్లూరు వరకు ఒక్క స్తంభం కూడా వేయలేదని ఉన్నస్తంభాన్నుండి ఎక్కడయినా యిచ్చారేమోనని అన్నారు.

వ్యవసాయ అవసరాలకు తెలంగాణాలో 14167 వ్యవసాయ అవసరాలకు విద్యుత్ రాయలసీమలో 7545 అవసరాలకు యివ్వగా, కోస్తాలో 4146 అవసరాలకు యిచ్చారని కనీసం తెలంగాణాలో అంత అయినా ఇవ్వరా గౌరవంగా అని ప్రశ్నించారు.

విద్యుత్ ఉత్పత్తిలో ప్రభుత్వానికి దూర దృష్టి లేదు, పట్టులో ఉన్న ప్రకారంవిద్యుత్ బోర్డు నిర్మాణం జరిగిందేమో ఒక్కసారి పరిశీలన చేసుకోండి కోరారు. ఆ సంస్థ దండుగ మారిగా ఉన్నదని ప్రయోజనకరంగా మార్చాలన్నారు. ప్రభుత్వ ముద్రణ సంస్థలో యిద్దరని శ్రమణకు వంపవలసి వుంటే ఇద్దరిని తెలంగాణా వారినే ఎందుకు పంపిస్తున్నారని ఆయన మంత్రిని అడిగారు.

కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ వేముల పల్లి శ్రీకృష్ణ చర్చను ప్రారంభిస్తూ ప్రపంచ సంస్థలనుండి సహాయాన్ని తెచ్చి విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులను సత్వరం పూర్తి చేయాలని కోరారు. జలవిద్యుత్ ప్రాజెక్టులను ముందు పూర్తి చేయాలని విజయవాడలో 400 ల మెగావాట్ల థర్మల్ స్టేషను ఏర్పాటుకు వెంటనే పూనుకోవాలని బొగ్గు ఆధారంగా ఉత్పత్తి అయే విద్యుత్ పెంచే మార్గం కూడా ఆలోచించాలన్నారు. దుబారా ఖర్చు తగ్గించాలని తెలిపారు.

శ్రీ యర్రాసు అయ్యపురెడ్డి (కాం) ఈ ఏడాది అయిదు కోట్ల రూపాయలు విద్యుచ్ఛక్తి శాఖద్వారా కింద తగ్గించడం శోచనీయమని చాల ప్రాజెక్టులు ఒకేసారి తీసుకోవడంకన్నా ఒక్కొక్కటే చేపట్టి పూర్తి చేయడం మంచిదని అన్నారు.

శ్రీ కాజారామనాథం (కాం) సామిల అణు విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రైతులకు విద్యుత్ వాడకం భారం హెచ్చుగాకుండా చూడాలని కోరారు.

శ్రీ చీకటి పరశురామనాయుడు (ఆం. ప్ర. అ. డెమొక్రాట్లు) విద్యుచ్ఛక్తి బోర్డును రద్దు చేయాలని పారిశ్రామికులకు రైతులకు కూడా ఉపయోగించని వ్యవస్థ వుండి ఏమి లాభమని ప్రశ్నించారు. విద్యుచ్ఛక్తి శాఖ పరిపాలనలోని లోపాలను సవరించి ఉత్పత్తి పెంచే మార్గాలు చెప్పడానికి ఒక ప్రసీజుల సంఘాన్ని వేయాలని కోరారు.

శ్రీ బి. రత్నసభాపతి (స్వ. పా. తె. ప్ర. స. సం) ప్రభుత్వ ముద్రణాలయంలో తెలంగాణా సిబ్బందిపెచ్చుగా ఉన్నారని తెలంగాణాకు సాయపడాలనే దోరణిలో ఆంధ్రులకు అన్యాయం చేయరాదన్నారు. అన్ని ప్రాంతాలకు న్యాయంగా వ్యవహరించాలని, రోడ్డు రవాణా సంస్థలో కూడా యిదే దోరణి కనిపిస్తున్నదని అన్నారు.

శ్రీ మద్దూరి సుబ్బారెడ్డి (కాం) దొంగ తనంగా వాడుకునే పెద్ద పరిశ్రమలను పట్టుకొనక చిన్న రైతులు విద్యుత్ వాడుకుంటే ఎందుకు పొంచుతారని అన్నారు. మంత్రిణి హటాత్తుగా వెళ్లి విద్యుత్ వాడకం ఏలా జరుగుతున్నది పర్యవేక్షించాలని సూచించారు. దాదాపు పదేపదే ఆరోపణలు పట్టణవాసాలలోనే గాక పల్లెల ఉండే రైతులకు కూడా యిది ఉపయోగపడే విధంగా చూడాలని కోరారు.

శ్రీమతి పి. రుక్మిణమ్మ (కాం) వెనుకబడిన శ్రీకాకుళంజిల్లాలో హెచ్చుగ్రామాలకు విద్యుత్ అందజేయాలని కోరారు.

శ్రీ మద్దికాయల వొంకార్ (మా. క.) ఉద్యోగులను కట్టుకొని విద్యుత్ వాడుకొనే పెద్ద వారిపై అదుపు గట్టిగా పెట్టాలన్నారు.

శ్రీమతి బొగ్గు జనమ్మ (కాం) రోడ పరం మున్నుగు ప్రాంతాలకు హరిశ్చంద్రపురం నియోజక వర్గానికి విద్యుత్ యివ్వాలని కోరారు.

శ్రీ ఎం. ఎల్లప్ప (కాం) మజకెడ ప్రాంతంలో రైతులకు విద్యుత్ హెచ్చుగాయివ్వారులో ప్రారంభిస్తున్నందులకు అభినందనలు చెప్పారు.

శ్రీ సయిద్ హసన్ (మజ్లిస్) విద్యుచ్ఛక్తి వ్యవహారం అంతా లీభత్వంగా ఉందన్నారు.

శ్రీ మసంత నాగేశ్వరరావు (కాం) నందిగామ నంటి మెట్టు ప్రాంతాల వారికి విద్యుత్త్వరగా అందేట్లు చేయాలన్నారు.

శ్రీ డి. వెంకటేశం (సామ్యవాద ప్రజాస్వామ్య సంఘటన)మీటర్లు సరిగా పని చేయడం లేదని ఆ గుట్టువు పైకి తీయాలని కోరారు.

శ్రీ ఎం. నారాయణరెడ్డి (కాం) విద్యుచ్ఛక్తి మండలి ఆర్థికంగా సొమ్మవైన సంస్థగా చేయాలని చెప్పారు.

శ్రీ సి. వి. కె. రావు చర్చలోపాల్గొన్నారు.

శ్రీ ఎ. శ్రీరాములు (పీపుల్స్ డెమొక్రాట్లు) మంత్రిగారి ప్రసంగం అనలు ఆదర్శాలతో నిండి ఉన్నది గాని వాస్తవ దృక్పథంతో లేదన్నారు. 45 కోట్ల రూపాయల నష్టంతో నడిచే బోర్డు ఎందుకు ఉండాలని 214 కోట్ల రూపాయలు పెట్టిస్తే అది గిట్టుబాటుగా ఉండవద్దా అని అడిగారు. అక్కడ ఉన్న నిపుణాశాఖ నిష్ప్రయోజనంగా ఉన్నదన్నారు. పది కోట్ల పనిముట్లు పనికిరానివి కొన్ని వ్యవహారాన్ని , రామగుండం వ్యవహారాన్ని గూర్చి దర్యాప్తు చేయించాలన్నారు. రిటయిరయిన ఉద్యోగులను వేసుకోవడానికి ఆశ్రయమిచ్చేదా అని అడిగారు. విజయవాడలో ఆంధ్రులకు అవసరమైతే వేరే ముద్రణాలయాన్ని నేర్పాలని కోరారు.

"చచ్చి" బ్రతికిన మనిషి

త్రివేండ్రం, జూలై 24 : చనిపోయినట్లుగా డాక్టర్చేత సర్టిఫై చేయబడి, 12 గంటలపాటు శవాలగదిలో పడి ఉన్న ఒకరోగి సజీవుడుగా ఉన్న సంఘటన నొకదానిని కేరళఆరోగ్య శాఖామంత్రి శ్రీ ఎన్. కె. బాలకృష్ణన్ నిన్నిడిక్కడ వివరించారు.

ఆయన ఇలా చెప్పారు : రోడ్డు ప్రక్కన అపస్మారకస్థితి లో ఉన్న ఒక చిన్నగాడిని రెండు రోజుల క్రితంస్థానిక అధికారులు బిర్యానిలోని తాలూకా ఆసుపత్రిలో చేర్చారు. మొన్న ఉదయం ఈ రోగిని ఒక డాక్టర్ పరీక్షించి, చనిపోయినట్లుగా చెప్పి శవాలు ఉంచే గదికి తీసుకొని పోవలసినదిగా ఉత్తర్వులేశాడు. 12 గంటల తర్వాత, శవాల గది నుంచి ఆ శవాన్ని శ్మశానానికి తీసికొని పోతున్న సమయంలో ఆ వ్యక్తి సజీవునిగా ఉండడం కనుగొన్నారు. వెంటనే వానిని ఆసుపత్రి వార్డులోనికి తీసుకు వెళ్లారు కాని రెండు గంటల తర్వాత చనిపోయాడు.

ఈ సంఘటనపై దర్యాప్తుకు ఆదేశం ఇచ్చి, ఆ డాక్టర్ను సస్పెన్షన్లో ఉంచినట్లు మంత్రి తెలిపారు.

"టౌన్ ప్లానింగ్ ఉద్యోగులకు రాష్ట్ర సర్వీస్ పరిగణన"

పట్టణాభివృద్ధికి దోహదకారి కాగలదని రాష్ట్ర టౌన్ప్లానింగ్ సిబ్బంది సంఘం విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

గుంటూరు, జులై 24: టవున్ప్లానింగు శాఖ పట్టణాభివృద్ధికి అతి కీలకమైంది. ఈ శాఖ ఉద్యోగ స్థితిగతులు మెరుగు పరచవలసిన అంతరాన్నై రాష్ట్ర మునిసిపల్ అధ్యక్షులు మండలి కూడా మద్దతు తప్పకలున్నగలదు అని నిన్న పుదయం యిక్కడ ప్రారంభమైన ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ టవున్ ప్లానింగ్ టెక్నికల్ ఉద్యోగుల సంఘ ద్వితీయ మహాసభలలో పాల్గొంటూ రాష్ట్ర పురపాలక అధ్యక్షుల మండలి చెయిర్మన్ శ్రీ చేజోలు హనుమయ్య హామీ యిచ్చారు.

టవున్ప్లానింగ్ అధికారులు సిబ్బంది తమ "సర్వీసు"ను కూడా రాష్ట్రప్రభుత్వ సర్వీసుగా పరిగణించాలని, సీనియారిటీని పరిగణించి ఉద్యోగాలలో ప్రమోషన్లు యివ్వాలని ఆందోళన చేస్తున్నారు. రెండు రోజులపాటు జరిగే యీ వార్షిక సమావేశాలకు ప్రారంభోత్సవం చేసిన గుంటూరు మ్యునిసిపల్ కమీషనర్ శ్రీ ఎం. జబ్బార్ కూడా టవున్ప్లానింగు సిబ్బందిని, రాష్ట్ర ప్రభుత్వ సర్వీసుగానే పరిగణించాలి అన్న వాదనను సమర్థించారు.

గ్రామీణ ప్రాంతాలనుంచి పట్టణాలకు విరిగిన ప్రజానీకం వలస వచ్చివేస్తున్న యీ కాలంలో విజయవాడ, గుంటూరు, విశాఖ పట్నంలాంటి నగరాలను ప్రణాళికాబద్ధంగా వృద్ధి చేయాల్సిన అవసరం వున్నది.పట్టణాభివృద్ధి శాఖవారు స్వాతంత్ర్య దినోత్సవ రజతోత్సవాల సందర్భంగా ముదికివాడల నిర్మూలనను మరింత వేగంగా అమలు చేయటానికి దోహదం చాలి అని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్లోని మొత్తం 80 మ్యునిసిపాలిటీలలో మంచి టవున్ ప్లానింగు సిబ్బంది ప్రతి నిధులు 100 మందికి పైగా హాజరైన యీ సభకు అధ్యక్షత మహించిన శ్రీ హనుమయ్య టవున్ ప్లానింగు సిబ్బందివారు తమ కోరికలు నెరవేర్చుకునే ఉద్యమం గురించి మాట్లాడుతూ "సర్వీసు నిబంధనలు అభివృద్ధి కాగలదు. ఈ సంఘం ఆధ్వర్యంలో ఈ ఉద్యమం కొనసాగిస్తున్నాము" అన్నారు.

మ్యునిసిపల్ కౌన్సిల్లకు అవసరమైతే చర్య తీసుకునే అవకాశాన్ని పుంచి టవున్ ప్లానింగు సిబ్బంది సర్వీసులను రాష్ట్రీయం చేయతగునని ఆయన అన్నారు. టవున్ ప్లానింగు అధికారులకు నిదేశాలలో శిక్షణ యప్పించేటందుకు కూడా ప్రభుత్వం పూనుకోవాలి అని సూచించారు. అవసరమైతే అందుకు మ్యునిసిపల్ నిధులనుంచి కొంత సైకం కేటాయించి యివ్వవచ్చును అన్నారు. సంఘ అధ్యక్షులు విజయవాడ టవున్ప్లానింగు అధికారి అయిన శ్రీ పి. యల్. రాజారావు తమ స్వాగత పత్రంలో సభల ముఖ్యోద్దేశాలను వివరిస్తూ సిబ్బంది సర్వీసు యిబ్బందులతో పాటు యీ సమావేశాలు మునిసిపల్ టవున్ అలో ప్లానింగును మెరుగు చేయగల తీరు తెన్నుల పై కూడా చర్చించగలమని పేర్కొన్నారు.

1947 తరువాత 1959 లో ఒకసారి మాత్రం ప్రభుత్వం టవున్ ప్లానింగు సిబ్బంది జీతాలను పునర్విమర్శ చేసి మరింత దుస్థితికి తెచ్చింది. నీటిని వెంటనే పునః పరిశీలించవలసి వుంది. అని యీ సంఘం గట్టిగా కోరుతున్నది. పాత జనాభా విషయంతో దినదినాభివృద్ధి గాంచుచున్న పట్నాలలో తమ శాఖ నిర్వహించదగు పాత్ర పై ప్లానింగు అమలు విషయంలో చర్చించి సూచనలు చేసే నిమిత్తం సంఘంవారు రెండు కమిటీలను వేయ సంకల్పించారు. ప్రత్యేకించి దురాక్రమణ విషయంలో ప్రతి పట్టణంలోను యించుమించు యీ సిబ్బంది యిటు దురాక్రమణ దారుమంచి అటుకొన్ని చోట్ల పురపాలక వర్గాలనుంచి కూడా అటంకాలను ఎదుర్కొంటున్నారని ఒక టవున్ప్లానింగు అధికారి ఆంధ్రపత్రిక ప్రతినిధితో అన్నారు. ఈ విషయాలను జాయింట్ స్టాఫ్ కౌన్సిలు ముందు ప్రస్తావించిన పక్షంలో అభినందనలు పొందుటకు కూడా పున్నాయట.

సభలకు వందమందికి పైగా హాజరైన ప్రతినిధులలో విశాఖపట్నం టి. పి. ఒ. శ్రీ రామయ్య కాకినాడ టి. పి. ఒ. శ్రీ గణపేశ్వరరావు, ఆదోని టి. పి. ఒ. శ్రీ మీరాసాహెబ్ తెనాలి టి. పి. ఒ. శ్రీ సంజీవరావు, నెల్లూరు టి. పి. ఒ. శ్రీ నాగేశ్వరరావు, బందరు టి. పి. ఒ. శ్రీ ఉరుకుందన్న, గుంటూరు టి. పి. ఒ. శ్రీ శివారెడ్డి, అనకాపల్లి టి. పి. ఒ. శ్రీ శంకరనారాయణ, ఒంగోలు టి. పి. ఒ. శ్రీ సుబ్బయ్యలున్నారు.

టవున్ ప్లానింగు అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ఎం. జగన్నాథరావు యీ సభలకు హాజరై చర్చలలో పాల్గొన్నారు.

నూతన సంవత్సర కార్యవర్గానికి జరిగిన ఎన్నికలలో సంఘ అధ్యక్షులుగా శ్రీ పి. ఎల్. రాజారావు (విజయవాడ మ్యునిసిపాలిటీ టవున్ ప్లానింగు అధికారి) కార్యదర్శిగా శ్రీ జి. ఎల్. శివారెడ్డి(గుంటూరు టి. పి. ఒ.) ఉపాధ్యక్షులుగా శ్రీ బి. రామయ్య (వైజాగ్ టి. పి. ఒ.) సంయుక్త కార్యదర్శులుగా శ్రీయుతులు ఎస్. ఏకానందరావు (ఖమ్మం) వి. సీతాపతిరావు, కోశాధికారి: శ్రీ జి. జస వేశ్వరరావు (కాకినాడ)లు ఎన్నికైనారు. 24 వ తేది వాడు తీర్మానాల పై చర్చిస్తారు.

పంచాయతీ రాజ్యశాఖమంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి 'స్వాతంత్ర్య సమరయోధుల గ్రంథాన్ని 16వతేదీన. రవీంద్ర భారతిలో ఆవిష్కరించారు.

అస్పృశ్యతా నేరాలపై చురుకుగా దర్యాప్తు

సంక్షేమ శాఖల మంత్రుల సమావేశం సూచన

న్యూఢిల్లీ, జూలై 24 : అస్పృశ్యత పాటించబడే సంఘటనల గురించి ఇప్పటికంటే శీఘ్రతరంగా, సక్రమంగా దర్యాప్తులు నిర్వహించబడాలని నేడిక్కడ జరిగిన రాష్ట్రాల మెకుకబడిన తరగతుల సంక్షేమం, సాంఘిక సంక్షేమశాఖల మంత్రుల సమావేశం సిఫార్సు చేసింది.

కేంద్రప్రభుత్వ అధికారులు, ఆయా సందర్భాలలో ప్రమేయం వుండే రాష్ట్ర ప్రభుత్వాల అధికారులు అట్టి దర్యాప్తులలో పాత్ర వహించాలని కూడా యీ మంత్రుల సమావేశం సిఫారసు చేసింది.

సమావేశానికి, కేంద్ర విద్యామంత్రి శ్రీ నూరుల్హసన్ ప్రారంభోపన్యాసం చేశారు.

గిరిజనాభివృద్ధి విషయమై యీ సమావేశం కొత్తతరహా కార్యక్రమాన్ని సూచించింది. గిరిజన ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలను తీవ్రంగా సాగించటం, గిరిజన అభివృద్ధి కార్పొరేషన్ను పటిష్టం గావించటం, సాధారణ అభివృద్ధికార్యక్రమాలలో గిరిజనులకు సముచితమైన భాగస్వామ్యం ఉండేట్లు చూడటం, గిరిజనాభివృద్ధికి సమావేశం సూచించిన కొత్త కార్యక్రమంలో ఉన్నాయి.

సాంఘిక సంక్షేమ శాఖలో, యీ కొత్త కార్యక్రమం ప్రగతిని జాగ్రత్తగా సమీక్షించేందుకు ఒక ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలని సమావేశం సూచించింది.

స్వచ్ఛంద సంస్థలు చేపట్టే సాంఘిక సంక్షేమ కార్యకలాపాల రంగంలో, కార్యకలాపాల మదింపు, కార్యకలాపాల ఎన్నిక విషయంలో నాయకత్వం వహించ గలిగే విధంగా, కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి విధులను పునః నిర్వచించాలని సమావేశం అంగీకరించింది.

ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి, సాంఘిక సంక్షేమ కార్యకలాపాలలో, మహిళలకు పూర్తిగా ప్రమేయం ఉండేవిధంగా రాష్ట్ర, కేంద్ర సాంఘిక సంక్షేమమండలులు కృషి చేయాలని కూడా సూచన జరిగింది.

ఆయిదవ ప్రణాళికలో సాంఘిక భద్రతకు రు 750 కోట్ల మేరకు ఖర్చును సమావేశం అంచనా వేసింది. అయిదవ ప్రణాళికలో చేర్చుటకు ప్రతిపాదనలు తయారు చేయటం ఖర్చుపై ప్రారంభించాలని కూడా సూచన జరిగింది.

కాశ్మీర్ నుంచి పరిశీలకులను ఉపసంహరించే వీలు లేదు

సమితికి పాకిస్తాన్ విజ్ఞప్తి

కరాచి, జూలై 24 : కాశ్మీర్లోని సమితి పరిశీలకులు నిర్వహించవలసిన పాత్ర ఇంకా ఉన్నదని సమితికి తెలియ జేయవలసినదిగా సమితిలోని తమ ప్రతినిధిని ఆదేశించినట్లు పాకిస్తాన్ ప్రభుత్వం నిన్న ప్రకటించింది.

సమితి పరిశీలకులను ఉపసంహరించాలని కోరుతూ భారత ప్రభుత్వం సమితికి ఇటీవల పంపిన విజ్ఞప్తికి పాకిస్తాన్ ప్రభుత్వం జవాబిస్తూ, గత డిశంబరులో జరిగిన యుద్ధం వల్ల పూర్వ కాల్పుల విరమణ రేఖలో పెద్ద మార్పు లేదనీ, చాలా వరకు పూర్వం మారిగానే ఉన్నదని పేర్కొంది. పూర్వ యుద్ధ విరమణరేఖ, కొత్త సరిహద్దుంపై సమితి పరిశీలకులు పర్యవేక్షణ కొనసాగిస్తూనే వుండాలని పాకిస్తాన్ పేర్కొంది.

కాశ్మీర్ వివాదం ఇంకా సమితి ఎజెండాలోనే ఉన్నదనీ, కాశ్మీర్లోను ఇతర చోట్ల పాత సరిహద్దులకు నేటిలను ఉపసంహరించుకోవలసి వదిగా గత డిసెంబరులో భద్రతా మండలి కోరిందని కూడా పాకిస్తాన్ ప్రభుత్వం వాదించింది.

ఇటీవలి భారత, పాకిస్తాన్ అధినాయకుల ఒప్పందం ప్రకారం కాశ్మీర్లో మినహా మిగతా ప్రాంతాలలో ఉభయ దేశాలు తమ సైన్యాలను పూర్వ సరిహద్దులకు ఉపసంహరించుకోవలసి వుంది.

—o:o—

అవనిగడ్డ కాలేజివద్ద పోలీసు కాపలా

విద్యార్థులకు, యాజమాన్య సంఘానికి మధ్య విభేదాల ఫలితం

(స్వకీయ విలేఖరి)

బందరు, జులై 24: ఇక్కడికి 25 మైళ్ల దూరంలోని అవనిగడ్డలో గల ప్రభుత్వ కాలేజీ వద్ద గత కొద్ది రోజులుగా పోలీసులు కాపలా కాస్తున్నారు. ఈ కళాశాల విద్యార్థులకు, యాజమాన్య సంఘానికి మధ్య ఉద్రిక్త పరిస్థితి ఏర్పడినట్లు ఇక్కడికి అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. కాలేజీలో అవసరమైన పరికరాలను, మరి కొన్ని సౌకర్యాలు కలుగ చేయాలని విద్యార్థులు కోరుతున్నట్లు, యాజమాన్య సంఘానికి విద్యార్థులకు మధ్య కొంత అపోహ ఏర్పడినట్లు తెలుస్తున్నది. అయితే పరిస్థితి ప్రశాంతంగా ఉంది.

బందరులో భారీ వర్షం

బందరులో 15 రోజుల పాటు వేడి గాలుల తర్వాత మొన్న సాయంకాలం సుమారు గంట సేపు భారీ వర్షం కురిసింది. నిన్న సాయంత్రం నుంచి అర్ధరాత్రి 12.30 వరకు 32.2 సెంటీ మీటర్లు వర్షం పడింది. మొన్న ఉష్ణోగ్రత 100 డిగ్రీల వరకు వచ్చింది.

ఈ వర్షం లోప్రాంతంలో వరి నాట్లకు తోడ్పడుతుంది.

డిసెంబర్ 10న కొత్త కాంగ్రెస్ నూతన అధ్యక్షుని ఎన్నిక

కాంగ్రెస్ కార్యవర్గంచే ఎన్నికల కార్యక్రమం ప్రకటన

న్యూఢిల్లీ, జులై 24 : కాంగ్రెస్లో చిలిక అనంతరం మొదటిసారి సంస్థలో జరగనున్న ఎన్నికల కార్యక్రమాన్ని కాంగ్రెస్ కార్యవర్గం నిన్న ఖరారు చేసింది.

ఈ కార్యక్రమం ప్రకారం పి. సి. సి. కార్యవర్గాలు, ఎ. ఐ. సి. సి. సభ్యులు, కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక 1972 డిసెంబర్ 10 న జరుగుతుంది.

క్రియాశీలక, ప్రాథమిక సభ్యుల జాబితా ఆగస్టు 29 న కాంగ్రెస్ సంఘాలు ప్రచురిస్తాయి. వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రుల కోరికపై సభ్యులను చేర్చినే గడువు ఆగస్టు 15 వరకు పొడిగించారు.

కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నికకు నామినేషన్లు సేకరణకు గడువు నవంబర్ 26 వ తేదీన సాయంత్రం 5 గంటలతో ముగుస్తుంది. అదేరోజున నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. డిసెంబరు 3 వ తేదీ మధ్యాహ్నంవరకు ఉపసంహరణలకు గడువుంది. అవసరమైతే ఎన్నిక డిసెంబర్ 10 న జరుగుతుంది.

తిరువేంద్రం, జూలై 23 : కేరళలో మార్క్సిస్టులు కొనసాగిస్తున్న భూముల ఆక్రమణ ఉద్యమం సందర్భంలో 1221 మంది వలంటీర్లను ఇంతవరకు అరెస్టు చేయడం లేదా పికెటింగ్ ప్రాంతాలనుంచి తొలగించడం జరిగింది.

నిరుద్యోగ నిర్మూలన. వ్యవసాయ పారిశ్రామిక ప్రగతికి దోహదం

ప్రణాళికా రచయితల ముఖ్య కర్తవ్యాలని కొత్త కేంద్ర మంత్రి ధర్ ప్రకటన

న్యూఢిల్లీ, జులై 24:నిరుద్యోగ పరిస్థితిని తొలగించుటకు అనువైనగట్టి కృషికిదోహదం చేయటం పారిశ్రామిక, వ్యవసాయరంగాల్లో అభివృద్ధి రేటు. పెరిగేట్లు చేయటం ప్రణాళికను రూపొందించే వారు నిర్వర్తించవలసిన అతి ముఖ్య కర్తవ్యాలని నిన్న కేంద్ర ప్రణాళికా శాఖ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన శ్రీ డి. పి. ధర్, ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ఇన్న సంవత్సరాలు అభివృద్ధి ప్రణాళికల ఎలన ఆమరమైన మేరకు ప్రయోజనం పొందని వెనుకబడిన ప్రాంతాలపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించవలసి వున్నదని ఆయన పేర్కొన్నారు. అత్యంత శీఘ్రంగా సోషలిస్టు సమాజాన్ని స్థాపించే లక్ష్యాన్ని సాధించాలంటే ప్రణాళికా చట్టంలో మార్పులు చేయవలసిన అవసరం వున్నదని ప్రణాళికా శాఖ కొత్త మంత్రి శ్రీ ధర్ పేర్కొన్నారు. ఈ దిశగా యిప్పటికే కొన్ని చర్యలు గైకొనటం అయింది ప్రణాళిక అర్థవంతం అవాలంటే, దాన్ని గురించి కేవలం ఒక్క కేంద్రమే పట్టించుకొనేది కాకూడదు. ప్రణాళిక వేసుకొనటకు అభివృద్ధికి, పెరుగుదలకు ఆకాంక్ష సమాజంలోని అట్టడుగు స్థాయి నుంచి ఆరంభం కావాలన్నారు శ్రీ ధర్. దీన్ని బట్టి ప్రణాళిక పద్ధతి క్రమం జిల్లా స్థాయిలో ఆరంభం కావాలని ధ్యోతకం అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికా యంత్రాంగాలను నెలకొల్పుట అవసరం. అయితే అవి కేవలం ప్రభుత్వపు మరొక శాఖ (డిపార్టుమెంట్)గా మాత్రమే వుండకూడదు. ముఖ్యమంత్రి మార్గదర్శకత్వం, పలుకుబడి, రాష్ట్రాలు నెలకొల్పే ప్రణాళికా యంత్రాంగాలకు లభ్యం కావాలి అని ఆయన సూచించారు.

ప్రణాళికను రూపొందించే యావత్తు పద్ధతి క్రమంలో ప్రజల ప్రమేయం పుండుటం అత్యంత ప్రధానమైన విషయం.ఆ విధంగా ప్రమేయం కల్గించటానికి గాను, రాష్ట్రాల ప్రణాళికా మండలులలో యంత్రాంగాలలో సమాజంలోని వివిధ వర్గాల ప్రతినిధులను చేర్చుకోవాలి. ప్రభుత్వానికి వెలుపల శాసనసభలు, పార్లమెంటు రంగాలకు వెలుపల నిపుణులు పలువురు తగినంత మంది వున్నారు ఈ నిపుణులను , జిల్లా లేక రాష్ట్ర స్థాయిలో ప్రణాళికల రూపొందించుటలో వినియోగించుకోవాలి అని ఆయన అన్నారు.

ఆ విధంగా తయారైన ప్రణాళికలు, ప్రజలు ఆశయాలు, ఆకాంక్షలను ప్రతిబింబించగలవు. ఆ తరువాత రాష్ట్ర ప్రణాళికలను విస్తృత జాతీయ ప్రణాళికలోనికి ఇమిడేట్లు చేయవచ్చును. రాష్ట్ర ప్రణాళికలకు, కేంద్ర ప్రణాళికకు వైరుధ్యం అనే ప్రశ్నకు తావు లేదు అని ఒక దానికి ఒకటి అనుగుణం అయినవి కాజాలవు. కేంద్ర ప్రణాళిక, రాష్ట్రాల ప్రణాళికల నుంచి ఉద్భవించి, వాటిని అంతర్భాగంగా చేసుకొంటుంది అని శ్రీ ధర్ తెలియచేశారు.

రైల్వేమంత్రి పాయ్ సూచన

దేశంలో అన్నిటికంటే ప్రధానమైన రవాణా సాధనం అయిన రైల్వేలకు ధరలు తగ్గించుటలోను, పేదరికం తొలగించుటలోను నిర్వహించ దగిన పాత్ర వున్నదని, టెలివిజన్ ఇంటర్వ్యూలో రైల్వే మంత్రి శ్రీ టి. ఎ. పాయ్ పేర్కొన్నారు.

వివిధ స్థాయిలలో రైల్వేలో పనిచేస్తున్న వారందరూ జాతి పట్ల యీ విషయంలో వారి బాధ్యతలను గుర్తెరిగి వున్నారనినటంలో యీ శాఖకు తాము కొత్త వారము అయినా తమకు ఏమీ సందేహం లేదని ఆయన అన్నారు.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు: ఉ. 7.05 మ. 12.30 సా. 7.05

ఆంగ్లంలో వార్తలు : ఉ.7.02. 8.10, 9.02 మ. 2.00 సా. 6.00 రా. 9.00.

బుధవారం జులై 26

హైదరాబాద్—ఎ

(405.4 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.40 సూక్తిముక్తావళి 6.45 వార్తాగోష్ఠి 7.45 వాద్యసంగీతం 8.20 వి. లక్ష్మి

మ. 11.45 పాటశాలలకు 12.05 వి. లక్ష్మి 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 చిత్రసీమ 1.30 మహిళా సమాజం

సా. 5.30 విజయవాడవలె 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 గ్రామ సీమలు 7.00 అనగ అనగ 7.15 ఇల్లా వాకిలీ 7.30 చిత్రసీమ 7.45 నాటిక 8.15 వయొలిన్ 9.15 గీతభారతి 9.30 ఢిల్లీ నుండి రిలే 9.35 మళ్లీ విందాం 10.30 ప్రసార సమాప్తి

హైదరాబాద్—బి

(217.4 మీ)

ఉ. 6.30 వందేమాతరం 7.05 హిందూస్థానీ సంగీతం 7.20 తరుణతరంగిణి 7.30 ఫిల్మ్గానా 8.10 కర్ణాటక సంగీతం 8.25 చిత్రసీమ 9.00 ఫిల్మ్గానా

మ. 2.00 హిందూస్థానీ సంగీతం 2.20 ఫిల్మ్గానా 2.50 సుగంధసంగీత్

సా. 5.30 హిందూస్థానీ సంగీతం 5.45 ఫిల్మ్గానా 6.40 చర్చ 7.05 పాశ్చాత్య సంగీతం 7.20 పల్లెపట్టు 7.50 మీకు తెలుసునా? 8.35 సుగంధసంగీత్ 9.00 నైరంగ్ 9.30 హిందూస్థానీ సంగీతం 10.30 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీ)

ఉ. 5.55 వందేమాతరం 6.04 భక్తి రంజని 6.40 సూక్తిముక్తావళి 6.55 ప్రబోధ గేయాలు 7.15 క్లారినెట్ 8.20 హైదరాబాద్వలె

మ. 11.45 పాటశాలలకు 12.05 క్లారినెట్ 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 పసిడి పంటలు 1.20 చిత్రతరంగిణి 1.30 మహిళా సమాజం 2.10 చిత్రతరంగిణి

సా. 5.30 జి. కె. సుబ్రహ్మణ్యం 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 లలితసంగీతం 6.45 వెలుగుబాట 6.55 కబుర్లు 7.15 పంటసీమలు 7.45 పాద్దులు 3.15 యువ భారతి

గంటల పంచాంగం

శ్రీ పరీధావినామ సం. ఆషాఢ శు. చతుర్దశి

1972వ సం. జులై 25 మంగళవారం

తిథి: శు. చతుర్దశి: ప. 12.45, పూర్వాషాఢ: ప. 12.12, వర్జ్యం: రా. 8.29 మొదలు 10.08 వరకు.

1972వ సం. జులై 26 బుధవారం

తిథి: శు. పూర్ణిమ: ప. 12.54, ఉత్తరాషాఢ: ప. 1.03, వర్జ్యం: సా. 5.06 మొదలు 6.43 వరకు

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నవనర యత్నియము తన మనసులు కోరు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములకెల్లన్
(మహాభారతము)

శ్రీ పరీధావినామ సం. ఆషాఢ శు. చతుర్దశి
మంగళవారం

చైనా—జపాన్ సంబంధాలు

—:o:—

చైనా — జపాన్ సంబంధాల విషయంలో పనులు చురుకుగా సాగుతున్నాయి. టోక్యోకు వచ్చిన ఒక చైనా ప్రతినిధి వర్గం నాయకునితో జపాన్‌లో అగ్రస్థాయి నాయకులు మంతనాలు సాగించారు. జపాన్‌తో సత్సంబంధాలకు చైనా పెట్టిన షరతులను గూడా జపాన్ అంగీకరించడానికి సిద్ధపడుతున్నది. ఈ షరతులలో తైవాన్‌తో జపాన్ సంబంధాలు దాదాపు త్రెంచుకొనడం గూడా ఒకటిగా ఉంది. జపాన్ ధోరణి చూస్తే అందుకు గూడా ఆ దేశం సిద్ధపడుతున్నట్లు కన్పిస్తుంది.

అయితే ఇటువంటి సందర్భాలలో కొన్ని విశేషాలు ఉంటాయి. ఒక దేశాన్ని ఇంకో దేశం గుర్తించకపోయినా, లేక గుర్తింపును ఉపసంహరించినా, వ్యాపారాదిక సంబంధాలకు ఏమీ లోపం ఉండకపోవచ్చు. ఉదాహరణకు భారతదేశం తూర్పు జర్మనీని గుర్తించలేదు కాని ఆ దేశంతో ఇతరమైన అన్ని సంబంధాలు కలిగి ఉంటున్నది. తైవాన్ విషయంలో గూడా జపాన్ ఇటువంటి అభిప్రాయంతోనే వ్యవహరిస్తూ ఉండవచ్చు.

చైనా జపాన్ సంబంధాలు బాగుపడటము, ఆ రెండు దేశాల మధ్య సత్సంబంధాలు ఏర్పడటము, ఆసియాకు ప్రపంచానికి గూడా మంచిదే. అయితే ఇక్కడ గూడా కొన్ని కొన్ని విషయాలను పర్యాలోచనచేయవలసిఉంది. ఆసియాలో చైనా—జపాన్—అమెరికా మైత్రి అంటూ ఒకటి ఏర్పడవచ్చునని కొందరు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. దీని స్వరూపం ఎట్లా ఉంటుందో, ఆ రకమైన ఆలోచనలలో ఉన్న ఉద్దేశ్యాలు ఏమిటో తెలియరావడంలేదు. ఈ రకమైన మైత్రి తుల్యబల సిద్ధాంతాలను అనుసరించి గాని, లేకపోతే ఆసియాలో ప్రాభవ మండలాల నిర్మాణం దృష్టితో గాని జరిగే పక్షంలో ఆ పద్ధతి కొన్ని విపరీతాలకు దారితీయవచ్చు. ఒక మూల జపాన్ రష్యాతో తన సంబంధాలను మెరుగుపరచుకుంటున్నది. ఇంకో మూల — జపాన్‌తో కలుపుకొని, చైనా అమెరికాల మండలం ఏర్పడగల స్థితి ఉన్నదన్న ఊహాపోహలు విశేషజ్ఞులలో కలుగుతున్నాయి. కాబట్టి ఆసియా దేశాలు, ముఖ్యంగా పిబంధరాజ్యాలు ఈ రకమైన ఆలోచనా విశేషాల యొక్క పరిణామాలను గురించి ఆలోచించుకోవలసి ఉంటుంది.

ఎందుచేతనంటే, ఈ రకమైన మండలం అంటూ ఏర్పడితే, అది ప్రాభవ మండలాల స్థితిలో పడింది అంటే, అప్పుడు విధిగా ఆసియాలోనే గాక, ఇతరత్రా గూడా ఒక విధంగా ఉద్రేకాలు ఉప్పటిల్లడానికి కారణం ఏర్పడుతుంది. ఆసియా విషయంలో అమెరికావారి దృష్టి విశదంగా తెలుస్తూనే ఉన్నది. వారు ఎక్కడికక్కడికి తుల్యబల ప్రాంతాల నిర్మాణాన్ని గురించే ఇంకా ఆలోచిస్తూ ఉన్నారు. అంతేగాక, అగ్రరాజ్యాల విషయంలో తక్కిన రాజ్యాలు ఏ విధంగా నడుచుకోవాలో గూడా ఒకవిధంగా శాసిస్తున్నారు. భారతదేశం విషయంలో అమెరికా ప్రదర్శిస్తున్న వైఖరిలో ఇటువంటి లక్షణాలన్నీ కన్పిస్తున్నాయి.

అందువల్ల ఇప్పుడు అమెరికా—జపాన్—చైనా మండలం అంటూ ఏర్పడితే అప్పుడు వారి మధ్య ఉన్న పరస్పర స్వప్రయోజన సామ్యస్థితి యొక్క రూపం ఎటువంటిది; అది ఎట్లా పనిచేస్తుంది మొదలైన అంశాలను బట్టి, ఆటువంటి స్థితియొక్క అనుకూల ప్రతికూల ఫలితాలు ఆధారపడి ఉంటాయి.

కొన్ని కొన్ని పెద్దరాజ్యాలు ఉన్నాయంటే, అవి తమ మధ్య ఉండే సంబంధాలను, తాము ఇతరులతో పెట్టుకునే సంబంధాలను గురించి ఆలోచించేటప్పుడు, తమ ఒక స్వప్రయోజనం సంగతినేగాక, ఆ సంబంధంవల్ల ప్రపంచానికి సమకూరే శ్రేయస్వరూపాన్నిగురించి గూడా ఆలోచించాలి. కాని ఇంతవరకు చరిత్రలో అట్లా ఆలోచించిన పద్ధతి గోచరించదు. అందు వల్ల సంభవించిన ఫలితాలు గూడా చరిత్ర ప్రసిద్ధాలయ్యే ఉన్నాయి. కాబట్టి ప్రపంచంలోని చిన్న రాజ్యాలు ఇటువంటి సంబంధాల విషయంలో—వాని ఉద్దేశ్యాలు ఏవో విశదంగా తెలుసుకొని తమ తమ విధానాలను నిర్ణయించు కొనవలసి ఉంటుంది.

—:o:—

ప్రతి జిల్లాలో నెహ్రూ యువకేంద్రాలు

కేంద్ర విద్యాశాఖ నిర్ణయం

న్యూఢిల్లీ, జులై 24: స్వాతంత్ర్యరజతోత్సవాల సందర్భంగా ప్రతి జిల్లాలోనూ నెహ్రూ యువక కేంద్రాలను ఏర్పాటు చేయాలని కేంద్ర విద్యా సాంస్కృతిక శాఖ నిర్ణయించింది.

యువ వుద్యమానికి అదర్శ సామాజిక పాఠశాలలను అనుసంధానం చేయటానికి యీ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు.

కోతికోడ్, జులై 24: ఆర్మీర్ యూనివర్శిటీ పైనారిటీ వర్గాల స్వభావాన్ని కలిగి వుండే విధంగా చట్టరీత్యా మార్పులు కోరుతూ ముస్లిం లీగు ప్రతినిధులు ప్రధాని వద్దకు రాయబారం వెళ్లడానికి నిరయించుకున్నారు.

కేంద్రంలో కొత్త మంత్రులు

రైల్వేమంత్రి శ్రీ టి. ఎ. పై

ప్లానింగ్‌మంత్రి శ్రీ డి. పి. ధర్

మురికివాడల నిర్మూలనకు మండలి

(1వ పేజీ తరువాయి)

సహాయం అని ఎందుకు వాడుకొనలేదని అమె అడిగారు.

ఈ సంఘాలు మాత్రం స్థలాలు వున్నాయని చెప్పినందువల్ల కేంద్ర సహాయాన్ని వాడుకోవడానికి ప్రభుత్వం వాటిని ఎన్నిక చేసినప్పటికీ, అవి తమ వాటా ఖర్చుకొరకు డబ్బు సమకూర్చుకొనలేక పోవడంతో కేంద్ర సహాయం అలాగే వుండిపోయిందని మంత్రి వివరించారు.

పురపాలక సంఘాలు వాటి ఆర్థిక స్థితి దృష్ట్యా నాలుగవ వంతు డబ్బు సృష్టించుకొన లేకుండా వున్నప్పుడు ప్రభుత్వమే ఋణంగా ఆ వాటా డబ్బు సమకూరి పెట్టాలని ఎలువురు సభ్యులు సూచించారు. ఇందుకు మంత్రి జవాబిస్తూ, గత సంవత్సరం హైదరాబాద్ నగరపాలక సంఘం కేంద్ర సహాయాన్ని వాడుకొన్నది కనుక ఈ సంవత్సరం నాల్గవ వంతు వాటా విషయంలో ప్రభుత్వం సర్దుబాటు చేయలేదని మంత్రి అన్నారు.

మంత్రి సమాధానాలు చాలా అసంతృప్తిగా వున్నాయని, దీనిపై కొంతసేపు సభలో చర్చకు అవకాశం ఇవ్వాలని శ్రీ శ్రీకృష్ణ అడిగారు. శ్రీ పి. వి. కె. రావు (ఇండి) కూడా ఇందుకొరకు సభపతి అనుమతి కోరగా, నిబంధనల ప్రకారం సభ్యులు వ్రాతపూర్వకంగా తమను కోరితే పరిశీలించగలమని అధ్యక్ష స్థానంలో వున్న సభపతి శ్రీ పీడతల రంగారెడ్డి చెప్పారు.

ఈ దశలో సభపతి పురపాలక వ్యవహారాల శాఖ మంత్రి ఇందు గురించి ఏదో చెప్పదలచుకున్నట్లు వున్నారని, వారు చెప్పదలచినది ఏదైనా వుంటే చెప్పవచ్చునని అనగా, పురపాలక శాఖా మంత్రి శ్రీ ఎం. మాణిక్ రావు లేచి, పురపాలక ప్రాంతాలలో ఎక్కడ ప్రభుత్వ ఖాళీ స్థలాలు వున్నా వాటిని వెంటనే సేకరించమని పురపాలక సంఘాలను ఆదేశించామని, మురికివాడల నిర్మూలనకోసం కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సహాయం మురిగిపోకుండా చూడడానికి కృషి జరుగుతున్నదని చెప్పారు.

శ్రీ అక్కినేని భాస్కరరావు (కాం) ప్రభృతి

(మిగతా 6 వ కాలంలో)

భూటాన్ ప్రజల శ్రేయస్సుకై జీవితాంతం పాటుపడిన రాజు జిగ్మీడోర్జి వాంచుక్

న్యూఢిల్లీ, జులై 24: ఈ నెల 21వ తేదీన నైరోబీలో గుండెపోటు కారణంగా కన్నుమూసిన భూటాన్ రాజు జిగ్మీడోర్జి వాంచుక్ ప్రజల విశ్వాసాన్ని అపారంగా చూరగొన్న వ్యక్తి. ప్రభుత్వ నిర్వాహణకు ప్రజల మద్దతు మూలస్థంభం వంటిదని ఆయన నమ్మేవారు. తరతరాలుగా బయటి ప్రపంచంతో సంబంధం లేకుండా వుంటున్న తమ రాజ్యపు మడికట్టు దోరణి వివర్జించాలని, ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించటానికి ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి అవసరమనీ ఆయన విశ్వసించేవారు.

1952లో తాము సింహాసనం అధిష్ఠించినప్పుడు నిర్ణయించుకున్న మూడు లక్ష్యాలను ఆయన తమ 20 సంవత్సరాల పాలనలో 18000 చదరపుమైళ్ల విస్తీర్ణం గల భూటాన్‌లో సాధించారనే చెప్పాలి.

భారత్‌కు ఆప్తమిత్రుడు

భారతదేశం నుండి బ్రిటిష్ ప్రభుత్వం వైదొలగిన అయిదు సంవత్సరాలకు రాజా డోర్జి భూటాన్ సింహాసనాన్ని అధిష్ఠించారు. భారత స్వాతంత్ర్య దినోత్సవంనాడు భారత్—భూటాన్‌ల మధ్య గల సుదీర్ఘ సంబంధాలను యథాతథంగా కొనసాగించటమేకాక వాటిని పటిష్ఠం చేసి విస్తృతం చేయటానికి ఆయన కృషి చేశారు.

భారతదేశానికి ఆయన సన్నిహితమిత్రుడు. భారత్‌తో మనస్ఫూర్తిగా స్నేహాన్ని వాంఛించిన వ్యక్తి. భారత భూటాన్ దేశాల మధ్య గల స్నేహాంవిషయంలో బయటివారి జోక్యాన్ని ఆయన ఎన్నడూ అనుమతించలేదు. 1961 నుండి తాము అమలు జరిపిన అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన విదేశీ సహాయాన్నంతా ఆయన భారత్ నుండే స్వీకరించారు.

బయటి ప్రపంచంతో సంబంధాలు వెంకొల్పటానికి ఆయన చేసిన ప్రయత్నాలను భారత్ ఎప్పుడు హర్షిస్తూనే వచ్చింది. కొన్ని చిన్న చిన్నఅంతర్జాతీయ సంస్థలలో భూటాన్‌కు సభ్యత్వం అభించేటట్లు చేయటానికి భారత్ కృషి చేసింది. చివరకు గత సంవత్సరం పెస్టెంబరులో ఐక్యరాజ్యసమితిలో భూటాన్‌కు సభ్యత్వం అభించ చేసి కృషిలో భారత్ సఫలీకృతమైంది.

10 లక్షల మంది జనాభా గల భూటాన్‌కు బయటి ప్రపంచంతో సంబంధాలు కలుగచేయాలని రాజా డోర్జీ చేసిన కృషిలో సమితి సభ్యత్వసాధన ఒకముఖ్యమైన పైలురాయి.

అయితే భారత్‌తో సన్నిహిత సంబంధాలను నెలకొల్పుకొనటానికి అంతర్జాతీయ రాజకీయాల నుండి భూటాన్‌ను దూరంగా వుంచటానికి రాజా డోర్జీ చేసిన కృషిని విమర్శించిన వారు లేక పోలేదు.

రాజుపై హత్యాప్రయత్నం

1905 జులై 31వ తేదీనరాజు డోర్జిని హత్య చేయటానికి ప్రయత్నం జరిగింది. ఆయన విదేశీ విధానాన్ని వ్యతిరేకించే పార్టీ వద్ద గల "ఇచూ" మతపీఠం వారు యీ హత్యా ప్రయత్నం చేయించినట్లు ఆరోపణలు జరిగాయి. అంతకు ముందు సంవత్సరం అంటే 1964 ఏప్రిల్‌లో భూటాన్ తొలి ప్రధాని శ్రీ జిగ్మీడోర్జిని దుండగులు కాల్చి చంపారు. 1965లో రాజుపై జరిగిన హత్యా ప్రయత్నం విఫలమైంది. ఆ తరువాత ఈ హిమాలయ రాజ్యం అంతరంగిక, వైదేశిక వ్యవహారాలు సాఫీగానే సాగాయి.

భూటాన్‌తో సత్సంబంధాలు: భారత నాయకుల కృషి

రెండు దేశాల మధ్య సంబంధాలను పటిష్టం చేసే కృషిలో భాగంగా 1968 పెస్టెంబరులో అప్పటి భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ భూటాన్ సందర్శించారు. భూటాన్ రాజు 1968లో ఒకసారి, 1971 ఏప్రిల్‌లో ఒకసారి భూటాన్‌రాజు ఢిల్లీవచ్చారు.

1970 ఏప్రిల్‌లో రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, ఆ మరుసటి నెలలో అప్పటి విదేశాంగ మంత్రి శ్రీ దినేష్‌సింగ్ భూటాన్ సందర్శించారు. ఈ పర్యటనలన్నింటికోసూ రెండు దేశాల మధ్య అతి సన్నిహిత సంబంధాల వైఖరిని పునరుద్ఘాటించారు.

పొయిన సంవత్సరంలో బంగ్లాదేశ్ సంక్షోభం సందర్భంలో భారత్‌ను భూటాన్‌గట్టిగా బలపర్చింది.

ప్రభుత్వానికి ప్రజల మద్దతే ప్రధాన బలమని నమ్మిన రాజు డోర్జి తాను అధికారంలోకి రాగానే ప్రజా ప్రతినిధులు, సీటాల ప్రతినిధులు, అధికార ప్రతినిధులు మొత్తం 150 మందితో జాతీయ శాసనసభను ఏర్పాటు చేశారు.

రాజుపై శాసనసభ విశ్వాస ప్రకటన షరతు

తమ పరిపాలన శాసనసభ ఆమోదానికి లోబడి వుండేటట్లుగా కూడా ఆయన తమకు తామే ఒక షరతు విధించుకున్నారు. భూటాన్ రాజు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి జాతీయ శాసన సభనుండి విశ్వాస ప్రకటన కోరాలని షరతు విధిస్తూ రెండు సంవత్సరాల క్రితం ఒక డిక్రీ జారీ చేశారు.

జాతీయ శాసనసభ ఆమోదించిన నీతిన్యాయానే ఏటో చేసే అధికారాన్ని కూడా ఆయన వదులుకున్నారు. తాము ఏటో చేసిన ఏ బిల్లు నైనాసరే రెండవసారి జాతీయ శాసన సభ మూడింట రెండొంతులు మెజారిటీతో ఆమోదిస్తే, అది చట్టం అవుతుందని కూడా ఆయన ఒక డిక్రీ జారీ చేశారు.

పై రెండు కొత్తరాజకీయ సంస్కరణల ద్వారా తాము రాజరికం, ప్రజాస్వామ్య ప్రభుత్వాలకు మధ్యస్థంగా ఉండే పద్ధతిని రూపొందించ దలచినట్లు రాజుడోర్జి అన్నారు.

భూటాన్ దేశానికి బయటి ప్రపంచంతో సంబంధం కల్పించటానికై రాజా డోర్జి లోయ్ల నిర్మాణ కార్యక్రమం అత్యవసర ప్రాతిపదికపై అమలు జరిపారు. కమ్యూనికేషన్‌లను అభివృద్ధి చేశారు. ఒక విమాన మైదానాన్ని నిర్మించారు. ఆయన చేపట్టిన కార్యక్రమం వలన పరిస్థితి ఎంతలాగా మెరుగుపడిందంటే, 1958లో శ్రీ నెహ్రూ పారోకు వెళ్లటానికి మూడు రోజులపాటు గుర్రం పీద ప్రయాణం చేసి వెళ్లగా, యిప్పుడు భారత్ సరిహద్దు నుండి పారో వెళ్లటానికి ఒక్కరోజు ప్రయాణం సరిపోతుంది.

భూటాన్ ప్రణాళికలు

భూటాన్‌రాజు రూపొందించిన తొలి ప్రణాళిక 11 కోట్ల రూపాయలతో అమలు జరిగింది. దీనివలన రోడ్లు కమ్యూనికేషన్‌లు అభివృద్ధి చెందాయి. 20 కోట్ల రూపాయల ఖర్చుతో అమలు జరిపిన రెండవ ప్రణాళికలో వ్యవసాయం, లఘు పరిశ్రమలు అభివృద్ధి చెందాయి.

బానిసతనం రద్దు

ఆయన అధికారంలోకి వచ్చిన తరువాత అమలు జరిపిన తొలి సంస్కరణలలో ఒకటి బానిసతనం రద్దు చేయటం. ఆయనసమారు 5000 మంది బానిసలకు స్వేచ్ఛనిచ్చారు. వారు కోరుకుంటే యిదివరకటి యజమానుల దగ్గర నౌకర్లుగా పని చేయవలసికి, లేదా ప్రభుత్వం నుండి భూమిని తీసుకుని వ్యవసాయదారులుగా మారటానికి బానిసలకు రాజు అవకాశం యిచ్చారు.

రాజు డోర్జి భూటాన్‌లో విద్య నభ్యసించారు. ఆయనకు ఎన్నో విషయాలలో ఆసక్తి ఉంది. ఇంగ్లీషు, హిందీ ధారాళంగా మాట్లాడుతారు. మాతృభాష అయిన 'జొంకా' విషయం చెప్పేదేముంది? రాజు డోర్జి విస్తృతంగా గ్రంథ పఠనం గావించారు. విదేశాలలో విశేషంగా పర్యటించారు.

వాంగ్‌చుక్ రాజవంశంలో జిగ్మీ డోర్జి అత్యంత దయాళులైన రాజని చెప్పవచ్చు. సరళభాషి, సత్ప్రవర్తన, మంచి అలవాట్లు గల యీ రాజు ప్రతి విషయాన్ని సునిశితంగా పరిశీలించి అతి చిన్న వివరంతో సహా తెలుసుకునేవాడు. దీనికి ఉదాహరణగా యీ క్రింది సంఘటన చెప్పవచ్చు.

1968లో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి భూటాన్ వెళ్లారు. ఆవిడ తింపు చేరటానికి ఒక రోజు ముందు రాజు జిగ్మీడోర్జి స్వయంగా స్వాగత సన్నాహాలను పర్యవేక్షించారు. స్వాగత మందిరాలపై రాబెర్ట్ డోర్జి యన్ పూలను అమర్చటం దగ్గర నుండి ప్రతి విషయాన్ని ఆయన స్వయంగా పర్యవేక్షించారు. సాగురాలు, జేపులనే తప్ప భారీదైన వాహనాలను వాడని పాయరి ఆయన. పత్రికా విలేఖరులతో ఆయన చాలా సరదాగా గడిపేవారు. ఒకసారి విలేఖరులు ఆయనను చూడబోయినప్పుడు, వారిలో ఒకరు ఆయనకు భూటాన్ సాంప్రదాయం ప్రకారం పట్టు వస్త్రం యివ్వగా రాజు దానిని అందుకుంటూనే "అటువంటి మర్యాదలు ఎందుకండీ?" అన్నాడట.

—:o:—

ప్రధానితో కరుణానిధి సమావేశం

న్యూఢిల్లీ, జులై 24: తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నిన్న ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధితో 15 నిముషాలపేపు సమావేశం జరిపారు. తమ రాష్ట్రంలో ఇటీవల జరిగిన కైతులు ఆందోళన గురించి, తర్వాత కుదిరిన ఒప్పందాన్ని గురించి శ్రీ కరుణానిధి ప్రధానికి వివరించినట్టు తెలుస్తున్నది.

తర్వాత శ్రీ కరుణానిధి రక్షణ మంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్‌తోను, పారిశ్రామికాభివృద్ధి శాఖామంత్రి శ్రీ పి. సుబ్రహ్మణ్యంతోను కూడా సమావేశం జరిపారు.

(3వ కాలం తరువాయి)

తులు వేసిన కొన్ని ప్రశ్నలకు జవాబుగా, విజయవాడలో భాస్కరరావు పేటలో ఒక కోటి రూపాయల ఖర్చుతో మురికివాడల ప్రజల కొరకు 2200 ఇళ్లు నిర్మించే పథకం చేపట్టామని గృహనిర్మాణశాఖ మంత్రి చెప్పారు.

శ్రీ శ్రీకృష్ణ ప్రధాన ప్రశ్నకు జవాబుగా, ప్రభుత్వం పైన పేర్కొన్న విధంగా ఎన్నికడసిన పురపాలక సంఘాలలో మొత్తం 22608 ఇళ్లు కట్టాలని సంకల్పించినట్లు ఆయన తెలియజేశారు.

ప్రమోషన్లలో తెలంగాణా తహసిల్దార్లకు అన్యాయం

వారాయణరెడ్డి తీర్మానాలపై జులై 25న ప్రాంతీయసంఘ ఉపసంఘం పరిశీలన

హైదరాబాద్, జులై 24: శ్రీ ఎం. వారాయణరెడ్డి ప్రతిపాదించిన ఈ క్రింది రెండు తీర్మానాలను పరిశీలించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘానికి చెందిన ఉద్యోగ వ్యవహారాల ఉప సంఘం ఈనెల 25 వ తేదీ ఉదయం 11 గంటలకు శాసన సభ భవనం మొదటి అంతస్తులో సమావేశమవుతోంది.

ఈ తీర్మానాలను ప్రాంతీయ సంఘం ఇదివరకే ఆమోదించి ఉపసంఘం పరిశీలనకు నివేదించింది.

(1) మొదటి తీర్మానం: సహకార శాఖలో డిప్యూటీ రిజిస్ట్రార్లు, స్పెషల్ డిప్యూటీ రిజిస్ట్రార్ల జాబితాలో ఆంధ్ర తెలంగాణా సిబ్బంది సంఖ్యలో చాలా తేడా వున్నప్పటికీ, పైనపేర్కొన్న ఉద్యోగాలకుగాను రాష్ట్రప్రభుత్వం కొంతమంది సహకార సబ్ రిజిస్ట్రార్ల పేర్లు వున్న జాబితాను ఆమోదించినట్లు ఈ సబ్ రిజిస్ట్రార్లు దాదాపు అందరూ ఆంధ్రప్రాంతానికి చెందిన వారయినట్లు, తెలంగాణా ప్రాంతంలోని సీనియర్ సబ్ రిజిస్ట్రార్లను విస్మరించడం జరిగినట్లు తెలియవచ్చింది. అందుచేత ఈ సమస్య గురించి పరిశీలించి నెలలోగా నివేదిక సమర్పించాలని ఉద్యోగవ్యవహారాల ఉపసంఘాన్ని ప్రాంతీయ సంఘం ఆదేశిస్తోంది.

(2) రెండవ తీర్మానం: రెవిన్యూ శాఖలో 1—11—1956 తర్వాత ఆంధ్ర తహసిల్దార్లను డిప్యూటీ కలెక్టర్లుగాను, డిప్యూటీ కలెక్టర్లను పై పదవులకు అక్రమంగా ప్రమోట్ చేయడానికి సంబంధించిన వ్యవహారం.

తెలంగాణా తహసిల్దార్లు 300—600 స్కేలులో గజిటెడ్ ఉద్యోగులు. కాగా ఆంధ్రలోని తహసిల్దార్లు 200—300 స్కేలులో నాన్ గజిటెడ్ ఉద్యోగులు. ఇంత తేడా వున్నప్పటికీ తెలంగాణా తహసిల్దార్లకంటే చాలా తక్కువ సర్వీసు వున్న ఆంధ్ర ప్రాంతం జూనియర్ తహసిల్దార్లను ముందుగా ప్రమోట్ చేస్తున్నారు. ఉమ్మడి జాబితాను తయారుచేయకుండా తాత్కాలిక మయిన ఏర్పాటు పేరుతో ఈ ప్రమోషన్‌లు యిస్తున్నారు. దానితో 1—11—1956 నాటికి తహసిల్దార్ల ఉమ్మడి గ్రేడేషన్ జాబితాలో తెలంగాణా తహసిల్దార్ల కన్నా 100—150 స్థానాలకు దిగువన వున్న ఆంధ్ర తహసిల్దార్లకు డిప్యూటీ కలెక్టర్లుగాను, ఆఖరుకు ఐ.ఏ.ఎస్. అధికారులుగాను ప్రమోషన్లు లభించడం, తెలంగాణాలోని సీనియర్ తహసిల్దార్లు (అంటే 1—11—56 నాటికి) ఇంకా డిప్యూటీ కలెక్టర్లుగా కొనసాగడం జరుగుతోంది. ఇది అన్యాయమే కాకుండా భారత ప్రభుత్వం అదేశాలకు, ఆమోదిత సూత్రాలకు పూర్తిగా విరుద్ధం. ఈ సమస్యనుకూడా పరిశీలించి నెలలోజ్లోగా నివేదికను అందజేయవలసిందిగా ఉపసంఘాన్ని ప్రాంతీయ సంఘం కోరుతోంది.

ఆరబ్బుల పోరాటానికి రష్యా గట్టి మద్దతు

ఈజిప్ట్ విప్లవ వార్షికోత్సవం సందర్భంలో సోవియెట్ నాయకుల వాగ్దానం

మాస్కో, జులై 24: సోవియెట్, ఈజిప్షియన్ మైత్రిని దెబ్బతీయడానికి అరబ్ అభివృద్ధి నిరోధక శక్తులు ప్రయత్నిస్తున్నాయని సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక ప్రావ్దా నిన్న ఆరోపించింది.

ఇది ఇలా వుండగా ఈజిప్ట్ విప్లవం 20వ వార్షికోత్సవం సందర్భంగా ఈజిప్టును అభినందిస్తూ సోవియెట్ నాయకులు ఈజిప్షియన్ అధ్యక్షుడు అన్వర్ సాదత్‌కు ఒక సందేశాన్ని పంపించారు.

రష్యా కమ్యూనిస్టు పార్టీ అధినేత లియోనిడ్ బ్రెజనేవ్, ప్రధాని అలెక్సీ కోసిగిన్‌లు పంపిన ఈ సందేశంలో ఉభయదేశాల ప్రజల మధ్య గల సన్నిహిత మైత్రి సంబంధాల గురించి పొడ్కి చెప్పినట్లు టాస్ వార్తా సంస్థ తెలియజేసింది.

ఇజ్రేల్ ఆక్రమించుకున్న భూభాగాన్ని తిరిగి సంపాదించుకోడానికి అరబ్ ప్రజలు జరుపుతున్న పోరాటానికి సోవియెట్ యూనియన్ మద్దతును ఈ సందేశంలో ఆ నాయకులు పునరుద్ఘాటించినట్లు టాస్ పేర్కొన్నది.

ఈజిప్టు నుంచి పంపివేయబడిన రష్యన్ సలహాదారులలో మొదటి జట్టు మొన్నమాస్కో చేరుకున్న కొద్ది గంటలకు ప్రావ్దా ఒక వ్యాసాన్ని ప్రచురించింది. పశ్చిమాసియా సమస్య పరిష్కారం కోసం క్రెమ్లిన్, కయిరోలు సంయుక్తంగా జరుపుతున్న ప్రయత్నాల వల్ల, తన మిత్రులకు మాస్కో గట్టి మద్దతుకన్న బుదన్న విషయం విదితమవుతోందని ప్రావ్దా వ్రాసింది.

కైరోలో ఆయుధ సంపత్తి ప్రదర్శన

కయిరో, జులై 24: ఈజిప్షియన్ విప్లవం 20వ వార్షికోత్సవం సందర్భంగా నిన్న కయిరోలో జరిగిన యుద్ధ విన్యాసాలను అధ్యక్షుడు అన్వర్‌సాదత్ తిలకించారు.

విమానదళం, నావికదళం, శతఘ్నిదళాలు ఈ విన్యాసాలలో పాల్గొన్నాయి.

శుక్రగ్రహ రహస్యాలు: సోవియట్ రష్యా సాధించిన రెండు ఘనవిజయాలు

మాస్కో, జులై 24: శుక్రగ్రహం యొక్క రహస్యాలను గురించి అక్కడినుండి ఉపగ్రహం పంపిస్తున్న సమాచారాన్ని రష్యన్ శాస్త్రవేత్తలు పదిలం చేయటం మొదలు పెట్టారు.

సోవియట్ రష్యా వదలి పెట్టిన ఉపగ్రహం శుక్రగ్రహంలో నిరపాయంగా వాలినతరువాత దాదాపు 50 నిముషాలపాటు ఆ గ్రహం రహస్యాలను గురించిన సమాచారాన్ని ప్రసారం చేసింది.

ఆ ఉపగ్రహం శుక్రగ్రహంలో పర్వతాలు వున్న ప్రాంతాలలో దిగింది.

ఆ ఉపగ్రహం మొన్న వీనస్—8 వ్యోమనౌకనుంచి దాని అంతట అదే గాలి గుమ్మటాల సహాయంతో శుక్రగ్రహం ఉపరితలం మీద వాలింది.

నాలుగు నెలల క్రిందట రష్యావారు ఈ వీనస్—8 వ్యోమనౌకను శుక్రగ్రహంమీదకు ప్రయోగించి వున్నారు.

అది ఈ మహాయాత్రను కొనసాగించి ఇప్పటికి ఆ గ్రహ ప్రాంతాలను చేరుకొని తన కార్యాన్ని సాధించింది.

శుక్రగ్రహంలో ఉష్ణోగ్రత అపారమైనదిగా వుంటుంది. ఆ వేడిని తట్టుకొని అక్కడి నుంచి శుక్ర మండలపు రాళ్లను విశ్లేషించి వాటి సమాచారాన్ని భూమికి అందజేసేంత వరకు ఆ ఉపగ్రహం అక్కడ నిలువగలిగింది.

ఇందుమూలంగా రష్యా ఈ శుక్రగ్రహ పరిశోధన వ్యవహారంలో రెండు విజయాలను సాధించినట్లు అయింది.

1 మనుష్యుడు వదలిపెట్టిన ఉపగ్రహం ఇంతవరకు ఎప్పుడు గూడ శుక్ర గ్రహం యొక్క పగటి దిక్కున నిరపాయంగా దిగింది లేదు.

2 ఇంతవరకు ఏ పరికరమున్నూ శుక్ర మండలపు ఉపరితలంమీది రాళ్లను పరిశోధించి వాటి గురించిన సమాచారాన్ని భూమికి అందజేసింది లేదు.

రష్యా ఉపగ్రహం శుక్ర మండలం యొక్క విచిత్ర తేజస్సును గురించి, వాతావరణపు కత్తిడి గురించి, ఉష్ణోగ్రతను గురించి గూడ సమాచారాలు అందజేసిందని టాస్ వార్తా సంస్థ మొన్న రాత్రి తెలిపింది.

ఈ ఉపగ్రహం శుక్ర మండల ఉపరితలంలోకి దినపన్నుడు అక్కడ ఉష్ణోగ్రత 887 డిగ్రీల ఫారిన్ హీటుగా వున్నదని వాతావరణపు పత్తిడి, భూమియొక్క వాతావరణపు పత్తిడికన్నా 90 రెట్లు ఎక్కువగా వున్నదని, టాస్ వార్తా సంస్థ తెలిపింది.

1970లో సోవియట్ రష్యావారి వీనస్—7 గూడా కొంత విజయాన్ని సాధించింది నాని అది చేసిన ప్రసారం 23 నిముషాలు మాత్రమే సాగింది.

అమెరికా వారి శుక్రగ్రహం పరిశోధనలు మండలపు ఉపరితలంమీది రాళ్లను పరిశోధించి వాటి గురించిన సమాచారాన్ని భూమికి అందజేసింది లేదు.

దినఫలం

నూతన వ్యవహారాలకు జులై 25: మంగళవారం తిథి మంచిది కాదు. మధ్యాహ్నం 12—12 వరకు నక్షత్రం మంచిదికాదు. తరువాత మంచిది. 26 బుధవారం మధ్యాహ్నం 12—54 వరకు తిథిమంచిదికాదు తరువాత మంచిది. నక్షత్రం మంచిది. ప్రయాణాలకు జులై 25 మంగళవారం తిథి మంచిది కాదు. మధ్యాహ్నం 12—12 వరకు నక్షత్రం మంచిది కాదు. (మిత్రయోగం మంచిది). తరువాత సామాన్యం (మానసయోగం మంచిది) 26 బుధవారం మధ్యాహ్నం 12—54 వరకు తిథి మంచిది కాదు. తరువాత మంచిది. మధ్యాహ్నం 1—3 వరకు నక్షత్రం సామాన్యం. (వజ్రయోగం మంచిదికాదు) తరువాత మంచిది. (చత్రయోగం మంచిది) (వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను)

జన్మదినఫలం: జులై 25— ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాలో, అప్పుడప్పుడు శ్రమ కలిగినా, దానికి తగిన ఆదాయం లభిస్తుంది. కొంతమంది మిత్రులతో అకారణంగా భేదాభిప్రాయాలు రావచ్చును. ఉద్యోగంలో అనుకూలమైన మార్పులు వస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు మొత్తం మీద లాభిస్తాయి. సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. కుటుంబ సంతోషం లభిస్తుంది. విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు.

25-7-72 మంగళవారం

శక సం. 1894 శ్రావణమాసం 3

కావలిలో నీటి కరువు : ప్రజల ఇక్కట్లు

కావలి, జులై 24 : కావలి పురపాలక సంఘ ప్రాంతంలోని బావుల్నీ ఎండి పోవుట చేత, ఇప్పటివరకు బొత్తిగా వర్షము కురియ కుండుటచేత మూడు మాసాలనుండి ప్రజలు త్రాగునీటికై పడు శ్రమ వర్ణనాతీతంగా ఉంది. ముప్పిసాట్టీవారు చుట్టుపట్ల నాలుగు నాదు మైళ్ళ దూరంనుండి టాంకరుల ద్వారా నీరుతెప్పించి ప్రజల కందజేస్తూ వచ్చారు. వారంనుండి విపరీతంగా పిన్నుస్థ పడమటి గొదులకుల నీటివట్టులు కూడ ఎండిపోవుట ప్రారంభం అవటంతో ప్రజల్లో, అధికారులలో భయాందోళనలు అధికమైనాయి. కావలి మున్సిపల్ చైర్మన్ శ్రీ పత్యవారాయణ గుప్త, కమిషనరు శ్రీ అప్పారావు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీ వెంకట్రామయ్య పార్లమెంటు సభ్యుడు పులి వెంకటరెడ్డి, సోషలిస్టు పోరం కార్యదర్శి నాగేశం, పలువురు కౌన్సిలర్లు, ఒంగోలులో ముఖ్యమంత్రిని కలుసుకుని కావలి ప్రజలు నీటికై పడుతున్న కష్టాలను వివరించి, తక్షణం కావలి మున్సిపాల్టికి 2 టాంకర్లు సప్లయి చేయవలసిందని కోరారు. జిల్లా కలెక్టరు కూడా టాంకర్లను సప్లయి చెయ్యవలసిందని ప్రభుత్వానికి గట్టిగా వ్రాసినట్లు తెలుస్తున్నది. హాస్టలు విద్యార్థుల స్నానపానములకు కావలసిన నీరు దొరకుట దుర్లభమైనందున జస్టిస్ భారతి కళాశాల కొన్నిదినాలపాటు మూసి వేయుట అనివార్యము కావచ్చునని తెలుస్తున్నది. కావలి నీటియెద్దడిని గూర్చి మున్సిపల్ మంత్రికి పలుదఫా టెలిగ్రాములు పంపుతున్నారు.

చౌకడిపోల ద్వారా అవసరవస్తువుల సరఫరా

తూర్పుగోదావరి ఉపాధ్యాయుల విజ్ఞప్తి

అమలాపురం, జులై 24: తూర్పు గోదావరి జిల్లా ఉపాధ్యాయ సంఘ , ఉపసంఘ కార్యవర్గం విస్తృత సమావేశం శ్రీ సి. వి. ముత్యాలరావు అధ్యక్షతన యిటీవల యిక్కడ జరిగింది. శ్రీ ఎ. వెంకటస్వామి సంఘం కార్యకలాపాలను వివరించారు.

శ్రీయుతులు సి. జానకిరావ్, ఎ. సత్యనారాయణరాజు, డి. మీరాసాహెబ్, ఎస్. నరసింహులు, జి. శ్రీరామమూర్తి, జి. చిట్టెయ్య, వి. సూర్యనారాయణరాజు, టి. పైడియ్య, కె. అప్పంస్వామి, డి. జనార్దనరావు, ఎస్.రామకృష్ణం రాజు, జి. ఆంజనేయులు, యు. కృష్ణమూర్తి, కె. నరసింహమూర్తి, కె.వెంకటరత్నం, ఎం. నాగభూషణం, కె. సీతారామరావు, జి. సోమేశ్వరరావు, ఎం. నరసింహస్వామి ప్రభృతులు చర్చలలో పాల్గొన్నారు.

ఉద్యోగులకు చౌక డిపోల ద్వారా నిత్యావసర వస్తువులను సరఫరా చేయాలని కోరారు. ఈ విషయమై కలెక్టరు వద్దకు ఆపరయాత్ర జరుపాలని కూడా తీర్మానించారు.

అక్రమ బదిలీలను నిలుపుదల చేయాలని కోరారు.

—:o:—

మునిసిపల్ టీచర్లకు బదిలీ

ఉపసంహరణకు బందరు అధ్యాపకుల విజ్ఞప్తి

బందరు, జూలై 24 : సిటీ టీచర్సు అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో బందరు పట్టణం ఉపాధ్యాయులు యిటీవల సమావేశం అయినారు. ఒక పురపాలక సంఘం నుండి మరొక పురపాలక సంఘంకు ఉపాధ్యాయిని బదిలీ చేయడం పట్ల ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్త పరచారు. ఈ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని, నరసింహం సంఘం వారి విపరీతమల ననుసరించి పురపాలక సంఘాలకు నూరు శాతం గ్రాంటును ప్రభుత్వం చెల్లించాలని కోరారు.

పురపాలక సంఘం పాటశాలల నిర్వహణ బాధ్యతను తెలూనే సందర్భంలో వాటిని చట్టబద్ధమైన బోర్డుకు అప్పగించాలన్నారు.

కార్యదర్శి శ్రీ టి. ఎల్. కాంతారావు శ్రీ పి. వి. రాఘవయ్యలు ప్రసంగించారు. శ్రీ డి. సత్యనారాయణ అధ్యక్షత వహించారు. (స్వ. వి.)

—:o:—

రజక ఉద్యోగులకు రక్షణ కల్పించాలి

శ్రీశైలం సమావేశంవారి విజ్ఞప్తి

శ్రీశైలం, జులై 24: శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలో రజక ఉద్యోగులను తొలగించాలని సంకల్పించడం అన్యాయమని వారి ఉద్యోగాలకు రక్షణ కల్పించాలని, రజక మహాజనసభకు అధ్యక్షత వహించిన శ్రీ మల్లంపల్లి దుర్గాప్రసాదరావు విజ్ఞప్తి చేశారు.

ప్రదేశ్ సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ ఎల్. ఏ. లింగమూర్తి సభలను ప్రారంభించారు.

ప్రతినిధుల సమావేశానికి శ్రీ తుంబేటి బాలకొండయ్య అధ్యక్షత వహించారు.

రజకవృత్తిదారులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను శ్రీయుతులు జి. ఎరసింహులు, డి.సుందరరావు, సహా. రాధాకృష్ణ, ఎం. వెంకటేశ్వర్లు, పి. నాగేశ్వరరావు ప్రభృతులు వివరించారు.

శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలో దోబీఘాటాలు నిర్మించాలని కోరారు.

శ్రీ పోతుమూడి మునయ్య నృతికి సమావేశం వారు సంతాపం వ్యక్తం చేశారు.

శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ రజకజనసేవా సంఘానికి శ్రీ తుంబేటి బాలకొండయ్య అధ్యక్షులు, శ్రీ ముత్తుకూరు వెంకటేశ్వర్లు, శ్రీ బొమ్మపాలెం మస్తాన్ ఉపాధ్యక్షులు, శ్రీ మంగపట్నం నాగప్ప, శ్రీ తత్తూరి సూర్యనారాయణ, శ్రీ పైదులు సంయుక్త కార్యదర్శులు. శ్రీ తాళ్ళూరి అంబయ్య ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎన్నికయారు. శ్రీ పాలకేటి వెంకటసుబ్బయ్య కోశాధికారిగాను, శ్రీ దూపాటి కాశయ్య గౌరవ సంఘ అధ్యక్షులుగా ఎన్నికయినారు.

శ్రీ టి. బాలకొండయ్య వందన సమర్పణ చేశారు.

—:o:—

ట్రిపుల్ అంటిజన్ ఇంజక్షన్‌లు

శ్రీకాకుళం, జులై 24 : శ్రీకాకుళం జిల్లాలోని శ్రీకాకుళం, కింతాలి, పాతర్లపల్లి, దూసి, పొలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ట్రిపుల్ అంటిజన్ వారోత్సవం నిర్వహించారు. 6132 మంది బాలలకు ఈ మందు చేశారు.

మందువేసినందువల్ల ఏలాంటి క్లిష్ట సమస్య ఎదురు కాలేద జిల్లా వైద్య అధికారి డాక్టరు బి. కామేశ్వరరావు తెలియజేస్తున్నారు.

కొత్తపల్లి, తిలారు, పొగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కూడా ఈ మందు వేస్తున్నారు. (స్వ. వి.)

బందరు రైల్వే ప్లాట్ ఫారం

స్థలం మార్పు ప్రతిపాదన : రైల్వే అధికారి పరిశీలన

బందరు, జులై 24 : బందరు రైల్వే స్టేషను ప్రస్తుత ప్లాట్ ఫారంను పోర్టు రోడ్డువద్ద గల మునిసిపల్ రూదారి బంగళాను ఆనుకొని ఉన్న స్థలంకు మార్చవలసిందిగా జిల్లా ప్రయాణికుల సంఘం కార్యదర్శి శ్రీ టి. రామచంద్రరావు దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట్ శ్రీ సుదర్శన్ సేతీకు సమర్పించిన వినతి పత్రంలో కోరారు. కృష్ణా జిల్లా ప్రయాణికుల సంఘం ప్రారంభోత్సవానికి శ్రీ సేత్ ముఖ్య అతిథిగా విజయమయ్యారు. పోర్టు రోడ్డుకు ప్రక్కన గల స్థలాన్ని సందర్శిస్తారు. జిల్లా శాఖ అధ్యక్షుడు డా. కె. సీతాపతిరావు అధ్యక్షత వహించారు. కాకినాడ ప్రయాణికుల సంఘం కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. కృష్ణాచారి అంధ్రులకు జరిగిన అన్యాయాలను వివరించారు.

గోలుకొండ ఎక్స్‌ప్రెస్‌ను బందరు—సికింద్రాబాద్ మధ్య నడపాలని శ్రీ బి. రామచంద్రరావు కోరారు. మచిలీపట్నం — రేణిగుంట పాసింజరును పొడిగించి పాసింజరుగా నడపాలని, తిరుమల ఎక్స్‌ప్రెస్‌కు టాటానగర్ ఎక్స్‌ప్రెస్‌కు మద్రాసు—హావుర మెయిల్సుకు, న్యూఢిల్లీ ఎక్స్‌ప్రెస్‌కు బందరు నుండి నరసాపూర్ బోగీలు ఏర్పాటు చేయాలని కూడా కోరారు.

శ్రీయుతులు భావరాజు నరసింహారావు, డా. ఎ. ఎస్. రావు, పి. వి. ఎస్. రాజు, జి. నిరీక్షణరావు లు కూడా ప్రసంగించారు.(స్వ.వి.)

సాంఘిక న్యాయానికి భూసంస్కరణలు

మంత్రి శ్రీ నర్సారెడ్డి వివరణ

ఆదిలాబాద్, జులై 24: ఆదిలాబాద్‌లో జరిగిన భూసంస్కరణల సదస్సుకు మేజర్ భోగేసను మంత్రి శ్రీ పి. నర్సారెడ్డి ప్రారంభత్సవం గావించారు. భూసంస్కరణలు అమలు పరిచడం ద్వారా దేశంలో సామాజిక న్యాయం సమకూరుతుందన్నారు.

కేవలం నినాదాలు, శాసనం భూసంస్కరణల అమలులో తోడ్పడవన్నారు. చేయవున్న శాసనాన్ని పట్టిష్టంగా అమలు పరచడంలో ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

శాసనమండలి ఉపాధ్యక్షుడు శ్రీ నయీమ్ ముస్రిఫ్‌షా కూడా ప్రసంగించారు. వెనుకటి హైదరాబాద్ రాష్ట్రంలోనే కౌలుదారీ చట్టం రూపొందించడం జరిగిందని ఈ ప్రాంతాల వారికి భూసంస్కరణలు కొత్త కాదని శ్రీ ముస్రిఫ్‌షా అన్నారు.

కర్నూలులో కొత్త కళాశాల

'రెసిడెన్షియల్' పద్ధతిపై సెప్టెంబరు నుండి ప్రారంభం

(స్వకీయ విలేఖరి)

కర్నూలు, జులై 24: ఉపాధ్యాయులకు, విద్యార్థులకు మధ్య సదవగాహన పెంపొందింపచేయడానికి, బోధనా పటిమను పెంపుదల చేయడానికి స్వయం నిర్ణయాధికారాలు గల కళాశాలను ప్రారంభించడం ద్వారా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కొఠారి సంఘం సిఫారసులను అమలు పరుస్తున్నది.

ఇక్కడ ఏర్పాటు కానున్న స్వయం నిర్ణయాధికారాలు గల కళాశాల సెప్టెంబరు నుండి ప్రారంభం అవుతుంది. ఈ రెసిడెన్షియల్ కళాశాలలోకి చేర్చుకోవడానికి ప్రవేశ పరీక్ష ఖరారు తేదీలు యింకా తెలియరాలేదు. ఇవి ఎప్పుడు జరిగేదీ త్వరలోనే తెలియపరుస్తారని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ఎ. నాగభూషణరావు చెప్పారు.

బి. ఎ. తరగతిలో 50 మందిని, బి. కాం. తరగతిలో 50 మందిని, బి. ఎస్సీ తరగతిలో 50 మంది విద్యార్థులను చేర్చుకుంటారు.

సాంఘిక, ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా అర్హత గల విద్యార్థులందరూ ప్రవేశ పరీక్షకు పోటీపడ కావచ్చు. బాలురకు బాలికలకు అడ్మిషన్ కేవలం ప్రతిభ పైననే జరుగుతుంది.

దరఖాస్తు చేసిన వారిలో బాలికలకు తగిన ప్రాధాన్యం యిస్తారు. ప్రస్తుత బి.ఇడి. కళాశాల ఆవరణలో ఈ కొత్త కళాశాలను నెలకొల్పుతారని శ్రీ నాగభూషణరావు అన్నారు. విద్యార్థులంతా కళాశాల వారి అజ్మాయిషీలోనే నివాసం చేయాలి. ప్రభుత్వ భవనాలలో బాలబాలికలకు వసతి ఏర్పాటు చేస్తారు. బోధన— హాస్టలు వసతి ఉచితం. ఇలాంటి కళాశాల హైదరాబాదులో ప్రారంభించారు.

కర్నూలు జిల్లాలో హరిజన స్త్రీలకు పాడిమేకల పంపిణీ

కర్నూలు, జులై 24: కర్నూలు జిల్లాలోని కోయిలకుంట్ల, అత్మకూరు, నంద్యాల, ఎం. వి. నగర్ పంచాయితీ సమితులలోని మహిళా మండలుల హరిజన సభ్యురాండ్రకు 15 పాడి మేకలను జిల్లా కలెక్టరు శ్రీ టి. ఎస్. ఆర్. రావు అందజేశారు. మహిళా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఈ పథకం అమలు జరుగుతున్నది. కలెక్టరు కర్నూలు పశువైద్య ఆసుపత్రిని సందర్శించారు.

జిల్లా పశువైద్య అధికారి, కర్నూలు పశువుల ఆసుపత్రి సూపరింటెండెంట్ , జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి జిల్లా మహిళా సంక్షేమ అధికారి, మహిళా సంక్షేమ శాఖ రీజినల్ అసిస్టెంటు డైరెక్టరు, కర్నూలు బి. డి. ఒ. సమావేశానికి హాజరయారు. కర్నూలుజిల్లా పశువైద్య అధికారి, జిల్లా మహిళా సంక్షేమ అధికారి వందన సమర్పణ చేశారు.

పశ్చిమ గోదావరి వాణిజ్య మండలి సమాఖ్య

ఏలూరు, జులై 24 : పశ్చిమ గోదావరి వాణిజ్య మండలి సమాఖ్య వారి సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగింది. ఈ సమావేశంలో క్రింది సభ్యులతో నూతన పాలక వర్గం ఏర్పాటైంది. శ్రీ నెరెళ్ళరాజా (అధ్యక్షులు) శ్రీ మామిడి వెంకటేశ్వరరావు, శ్రీ మద్దుల వెంకటేశ్వరరావు, శ్రీ సోమిపెట్ల చలపయ్య, శ్రీ రేపాక నాగేశ్వరరావు(ఉపాధ్యక్షులు) శ్రీ వామర్తి వెంకట్రావు కార్యదర్శులు (కార్యదర్శి) శ్రీయుతులు కల్లపల్లి సీతారామయ్య, అత్తం విశ్వేశ్వరరావు, కారంచెట్టి వెంకటేశ్వరరావు, మద్దుల వెంకట శేషావతారం (సహాయ కార్యదర్శులు(శ్రీ ముచునూపల్లి పిల్లయ్య (కోశాధికారి). (స్వ. వి)

పశ్చిమగోదావరి పరిషత్ ఉన్నత పాఠశాలలు

పటిష్టం గావించడానికి కృషి : ప్రధానోపాధ్యాయుల సభలో చైర్మన్ శ్రీ బాపినీడు వివరణ

("స్వకీయ విలేఖరి")

ఏలూరు, జులై 24 : పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్తు భవనంలో పరిషత్ అధ్యక్షులు శ్రీ అల్లూరి బాపినీడు అధ్యక్షతను పరిషత్ ఉన్నత పాటశాల ప్రధానోపాధ్యాయుల సభ జరిగింది. ప్రతి సంవత్సరం అత్యుత్తమ పాటశాలకు రు. 5000 లు, 2 వ స్థానం పొందిన పాటశాలకు, విద్యా బోధనోపకరణాలకొనే నిమిత్తం జిల్లా సంక్షేమ నిధినుండి ఏరాళం ఇవ్వగలమని జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. గోవిందరాజన్ తెలిపారు.

మహాసభకు ప్రారంభిస్తూ, జిల్లా పరిషత్ విద్యాశాఖ కార్యదర్శి శ్రీ కె.కృష్ణమూర్తి జిల్లాలో పాటశాలలు బాగా అభివృద్ధిని కప్పుకున్నాయన్నారు. పాటశాలలో 1857 ఉపాధ్యాయులు, 187 ఉపాధ్యాయినులు పని చేస్తున్నారనీ, పాటశాల సగటు సంఖ్య 250 గాను, తరగతి సగటు సంఖ్య 35 గాను ఉన్నదని అన్నారు. కొన్ని పాటశాలలు తగినంత మంది విద్యార్థులులేక దండగమారి పాటశాలలుగా ఉంటున్నవనీ, అవి అభివృద్ధి చెందక పోతే మూసివేయవలసిన అవసరం రావచ్చునని అన్నారు.

10 వ తరగతిలో ఉత్తీర్ణత ప్రస్తావిస్తూ బొర్రంపాలెం పాటశాలలో పరీక్షకు పంపినవారొకరూ ఉత్తీర్ణత కాకపోగా ఎర్నగూడెం పాటశాలలో 100 కి 100 ఉత్తీర్ణులైనారన్నారు. పాటశాలలో విద్యాబోధనోపకరణాల సంఖ్య చాలా కొరతగా ఉందనీ, జిల్లా కలెక్టర్ తమ అధీనంలోని సంక్షేమనిధిలోంచి సహాయం ఎంతవరకూ చేయగలరో ఆలోచించవలసిందిగా అర్థిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం పాటశాలలో నాటేందుకు 600 కొబ్బరి మొక్కలు ఇస్తున్నామన్నారు.

శ్రీ అల్లూరి బాపినీడు మాట్లాడుతూ, కొన్ని పాటశాలలో తగినంతమంది విద్యార్థులు లేకపోవడానికి కారణం, అవసరంకానున్న పరిషత్తు పాటశాలకు సమీపంలో మరో ప్రైవేటు ఉన్నత పాటశాల స్థాపించడం, దానికి దీనికీ తగినంత మంది విద్యార్థులు రాకపోవడం అన్నారు. ముఖ్యంగా గ్రామ సీమలలో, రెండు పాటశాలలకు విద్యార్థులెలా ఉంటారు. అనే ప్రశ్న ఆలోచించకుండా ప్రభుత్వం ప్రైవేటు పాటశాలకు విధ క్షణ లేకుండా అనుమతి ఇస్తోందన్నారు. చాలా పాటశాలలకు భవనాలులేవు, ప్రధానోపాధ్యాయులు ప్రయత్నించి, ఎనరైనా ఉదారులు భవన నిర్మాణానికి విరాళాలిస్తారేమో ప్రయత్నించాలి. ఒక గ్రామంలో ఒక పెద్ద భూరి విరాళం ఇస్తాను తనపేరుపెట్టమని కోరితే, ప్రభుత్వం దానికి అనుమతి ఇవ్వడంలో తాత్సారం చేస్తోంది. ప్రభుత్వంనుండి విద్యా విషయక గ్రాంటు, రాకపోయినా, సాధారణ నిధుల నుండి 30 లక్షలు ఖర్చుచేసి, ఉపాధ్యాయులకు సకాలంలో జీతాలు చెల్లించే ఏర్పాటు చేశాము. ఏండ్ల తరబడి పరిష్కారం కాని ఉపాధ్యాయుల ప్రావిడెంట్ ఫండు జమాఖర్చులు అన్ని సరిచేయబడ్డాయి. ప్రస్తుతం పరిషత్తు కొత్త పాటశాలలు స్థాపించడానికి బదులు ఉన్నవానిని పటిష్టం చేసేందుకు ప్రయత్నిస్తోంది అన్నారు.

జిల్లా కలెక్టరు శ్రీ గోవిందరాజన్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు ముఖ్యంగా తమ విద్యార్థులకు ప్రవిషయాన్ని శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించి విచారించి నిర్ణయించే అలవాటును అలవర్చాలన్నారు. నేటి కాల, భావానుగుణ్యంగా వారి దృక్పథాలను మలచాలన్నారు. కాని ఈ మని జరగడంలేదు. సంపూర్ణ స్వాతంత్ర్యానంతరం దేశంలో పుట్టిన యువతీ యువకుల మొదటితరం ఇవుడిపుడే తమ విద్యాభ్యాసం ముగించి జాతీయ జీవిత ప్రవాహంలోకి అడుగుపెట్టారు. కాని వారిలో ఎంత మందికి, అంటరానితనం అమానుషమనే భావం వారి మనస్సులో నెలకొనేట్లు చేయగలిగాము అన్నారు. విద్యార్థులలో గ్రంథ పఠనాసక్తి పెంపొందించాలి. మనదేశంలో గత 10 ఏండ్లలో గ్రంథ ముద్రణం 10 రెట్లు పెరిగినా ఇతర దేశాలతో పోల్చి చూస్తే చాలా అల్పమని అనిపిస్తున్నారు.

జిల్లా విద్యాశాఖాధికారి శ్రీమతి కె. సుబ్రహ్మణ్యేశ్వరీదేవి మాట్లాడుతూ, కనీసవసతులైనా లేని పాటశాలలను నిర్వహించే కంటే మూసివేయడం ఉత్తమమన్నారు. జిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావు గత సంవత్సరంలోపలెన, "ప్రధానోపాధ్యాయులు కృషిచేసి, పాటశాలలలోని ఉపాధ్యాయులు, ఉద్యోగులు మ్యుములేటివ్ డిపాజిట్ పొదుపు పథకాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రధానోపాధ్యాయుల తరపున శ్రీ సి. సత్యనారాయణ వందన సమర్పణ చేశారు.

—:o:—

రెవిన్యూ బోర్డు సభ్యుల హోదాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 24: రెవిన్యూ బోర్డు మొదటి, రెండవ సభ్యుల హోదాలు ఈ దిగువ విధంగా ఉంటాయని ప్రభుత్వం ఆదేశించింది.

మొదటి సభ్యుడు: భూమి శిస్తు కమిషనర్ భూసంస్కరణలు, గిరిజన సంక్షేమంకమిషనర్.

రెండవ సభ్యుడు: నాణేజ్య పన్నులు. ఆయకట్టు అభివృద్ధి కమిషనర్.

29న సచివాలయంవద్ద ఉపాధ్యాయుల ధర్నా

కోర్కెల సాధనకు

విజయవాడ, జూలై 24 : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్లను 210—400 స్కేలు ఇవ్వడం, ప్రధానోపాధ్యాయులు—తదితరుల అలవెన్సులు పెంపుదల ప్రైవేటు యాజమాన్యమున గల పారిశ్రామిక పాటశాలలోని ఉపాధ్యాయులు జీతాలు పెంపుదల విద్యాబోర్డుల నిర్మాణము, విద్యానిధులలో పని శాతము కోత ఉపసంహరణ మొదలగు ప్రధాన కోర్కెలకు ప్రభుత్వ, ప్రజాభిప్రాయానికి తెచ్చుటకు, వాటిని త్వరిత గతిని సాధించు ఉద్దేశ్యంతోనూ, ఉపాధ్యాయుల ధర్నాను హైదరాబాదులో సచివాలయం ముట్టడి జూలై 29న ఉదయము 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జరపాలని ఆంధ్రప్రదేశ్ టీచర్సు యూనియన్, ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ ప్రతినిధులు విజయవాడలో సమావేశమై నిర్ణయించారు.

ప్రతి జిల్లా నుండి బహుళ సంఖ్యలో ఉపాధ్యాయులు హైదరాబాద్‌కు జులై 29వతేదీన తెల్లవారుజామునకే చేరుకోవాలని ఆలిఫ్ సెంటరులోని తాజమహల్ హోటల్‌కు దగ్గరలో గల రాష్ట్ర ఎస్. జి. వో. హాలులో వారికి ఉచిత వసతిని ఏర్పాటు చేయడమైనదని, శ్రీ పి. శ్రీరామమూర్తి తెలియ జేస్తున్నారు.

ఆగస్టు 12 నుంచి 'ఖాదీ' స్వర్ణోత్సవాలు

రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు

విజయవాడ, జూలై 24 : దేశంలో ఖాదీ ఉద్యమం ప్రారంభమై 50 సంవత్సరాలు కావస్తున్నది. ఖాది స్వర్ణోత్సవం, స్వాతంత్ర్య వార్షికోత్సవ రజతోత్సవం యీ రెండూ ఒకేసారి యీ ఏడాది కలసి వచ్చాయి. ఈ సందర్భంగా దేశంలోను, రాష్ట్రంలోను పెద్ద ఎత్తున ఖాదీఉద్యమం, ఉత్సవాలు, ప్రదర్శనలు, ప్రచారం రూపంలో కొనసాగించాలని సంకల్పించారు. ఈ వివరాలను ఇక్కడ ఖాదీగ్రామీణ పరిశ్రమల బోర్డు డైరెక్టర్ శ్రీ రామసుబ్రహ్మణ్యన్ పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

ఈ ఉత్సవాలకు ఆగస్టు 12న హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేస్తారు.

ఆంధ్రలో లక్ష కుటుంబాలు మాత్రం ఖాదీకి అలవాటు పడివున్నాయి అని ఒక అంచనా. కాని యీసారి 2 కోట్ల రూపాయలు విలువైన రెడీమేడ్ దుస్తులను స్త్రీలకు, పురుషులకు, పిల్లలకు వేర్వేరు జతలుగా పాట్లాలుకట్టి అమ్మకానికి విడుదల చేయనున్నట్లు చెప్పారు. ఖాదీప్రచారానికి బుర్రకథలు, నడకలు, ఉపన్యాసాలు, యింకా యితర కార్యక్రమాలు జరుగుతాయి. "మద్య నిషేధం, అహింస, ఖాదీ ధారణ, స్వదేశీ అభిమానం ముప్పగు నవి విరివిగా ప్రచారం చేయబడతాయని ఆయన చెప్పారు.

గుంటూరు గుంతకల్ల మధ్య బ్రాడ్‌గేజీ మార్గానికై విజ్ఞప్తి

విజయవాడ, జూలై 24 : గుంటూరు గుంతకల్ స్టేషన్‌ల మధ్య మార్గాన్ని 'బ్రాడ్ గేజ్' చేయాని, గుంతకల్ డివిజన్‌లు దక్షిణ మధ్య రైల్వేలో చేర్చాలి అని దీని పరిధి బందరు రేవుకు ప్రాముఖ్యత లాభాలు పెరుగగలవని వివరిస్తూ యిటీవల పట్టణాంధ్రాగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ కోట సుబ్రహ్మణ్యం ఒక విజ్ఞప్తి పత్రాన్ని రైల్వే మంత్రికి, రద్దితర తత్సంబంధంగల అధికారులందరికి పంపించారు. హైదరాబాదు నుంచి నుంచిలిపట్నం రేవుకు "కాకినాడా" పగుపడితే నీలు కలిగించినట్లయితే దక్షిణ మధ్య రైల్వేకి చాలా లాభం రాగలదని పై విజ్ఞప్తి పత్రం పేర్కొన్నది. అవసరమైతే "సికాపూర్" డివిజన్‌ను దక్షిణ మధ్య రైల్వే నుంచి తొలగించాలని కూడా యీ పట్టణ కాంగ్రెసు నాయకులు కోరుతున్నారు.

మల్కీపురంలో డిగ్రీ కళాశాల

రాజోలు, జూలై 24 : మల్కిపురంలో అంతర్వేదిపాలెం ఫిర్కా అభివృద్ధి బోర్డువారు నిర్వహిస్తున్న జూనియర్ కళాశాలను 1972 ఆగస్టు 1 నుంచి డిగ్రీ కళాశాలగా ఏర్పాటు చేస్తున్నారు. ట్రస్టుబోర్డు అధ్యక్షులు మాజీ దేవాదాయ మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు కృషివలన అక్కచెరువులోని శ్రీ మంగిన సత్యనారాయణమూర్తి, శ్రీ మంగిన వేణుగోపాలం, శ్రీ మంగిన గంగయ్య సోదరులు రు. 50 వేలు,మోరిలోని శ్రీ జాన వీరభద్రయ్య, శ్రీ జాన నాగమల్లయ్య సోదరులు రు50 వేలు విరాళము ఇవ్వ నిశ్చయించినందున ఈ కళాశాలకు శ్రీ మంగిన వెంకట నరసింహం, శ్రీ జాన శంకరయ్య ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాలగా నామకరణం చేయనిశ్చయించారు. (స్వ.వి)

రాజధాని వద్ద అరవింద వాడ నిర్మాణయత్నం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 24 : ధ్యాన మందిరం, ఆడిటోరియం, అధ్యయన కేంద్రం మొదలైన వాటితో "అరవింద దర్శన్"ను నిర్మించే విషయాన్ని శ్రీ అరవింద సత్య జయంత్యుత్సవాల సంఘం ఆంధ్రప్రదేశ్ శాఖ పరిశీలించింది. సంఘం మంగళవారం నాడు ముఖ్యమంత్రి నివాసంలో సమావేశమైంది.

అరవిందవాడ నిర్మాణానికి హైదరాబాద్ పరిసరాలలో తగిన స్థలం కేటాయించాలని విజ్ఞప్తిని సానుభూతితో పరిశీలించడానికి సంఘం అధ్యక్షుడు అయిన ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అంగీకరించారు.

ఈ కేంద్రానికి సంబంధించిన వివరాలను డాక్టర్ వి. మధుసూదనరెడ్డి తెలియజేశారు. ఈ కేంద్రంలో ప్రపంచ సంస్కృతి మంటపము, భారతీయ శాస్త్రాల అధ్యయన మంటపము, శ్రీ అరవింద అంతర్జాతీయ స్కూలు, నివాస కుటీరాలు, ధ్యాన కుటీరాలు, సామూహిక భోజనాలు, అతిథి గృహం మొదలైనవి ఈ కేంద్రంలో వుంటాయని ప్రభుత్వం ఉచితంగా భూమి యిస్తే, భవన నిర్మాణానికి అవసరమైన నిధులను సమకూర్చుకో గలుగుతామని వివరించి ఆయన చెప్పారు. నిధుల సేకరణకు, శ్రీ అరవింద శతజయంతి నిర్వహణకు వివిధ సంస్థలు నడిపిన పథకాల పరిశీలనను, మొత్తంపెట్టుబడిని సూచించే సమగ్ర ప్రణాళిక తయారీకి సంస్థాన్ని నియమించాలని తీర్మానించబడింది.

శ్రీ అరవిందులు వ్రాసిన పది ప్రధాన గ్రంథాలను తెలుగులోకి అనువదించి నియంచే కూడా పరిశీలించబడింది. ఈ గ్రంథాల అనువాదం సరిగా జరిగేందుకు అర్హులైన వ్యక్తులను ఎంపిక చెయ్యాలని ముఖ్యమంత్రి సూచించారు.

రాష్ట్రంలో ప్రచారించడానికి శ్రీ అరవిందులను గురించి తీయబడిన చలనచిత్రాలను కొనుగోలు చెయ్యడానికి సంఘం అంగీకరించింది.

శ్రీ అరవిందుల గురించి చర్చలు ఏర్పాటు చెయ్యాలని, సమాచార కేంద్రాలు వ్యాస రచనా పోటీలు నిర్వహించాలని అంగీకరించడం జరిగింది. శ్రీ అరవిందుల జీవితం గురించి తెలుగు, ఇంగ్లీషు భాషల్లో సమాచార అందిస్తున్న పుస్తకం ప్రచురించినట్లు సంఘం కన్వీనర్ శ్రీ వామనరావు తెలియ జేశారు.

విద్యామంత్రి శ్రీ భాస్కరం శ్రీరామమూర్తి, వ్యవసాయ కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. రాయమూర్తి, శ్రీమతి కె.లాజమ్మ (సాంఘిక సంక్షేమ బోర్డు అధ్యక్షురాలు), డాక్టర్ మధుసూదనరెడ్డి, డాక్టర్ ఎం ఎస్ కోటేశ్వరన్, డాక్టర్ రాజచంద్రన్, కుమారి ముణాలిని చటోపాధ్యాయ, కె. బి. శాండిల్య (శ్రీ అరవింద సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు), శ్రీ శంకర్‌జీ, శ్రీ కె వి నారాయణ, శ్రీ దేవదత్ (అరవిందాశ్రమం, పాండిచ్చేరి) కూడా సమావేశానికి హాజరయ్యారు.

—:o:—

శ్రీ ప్రకాశం పేరిట పత్రిక : కాంగ్రెస్ పార్టీకి విజ్ఞప్తి

విజయవాడ, జూలై 24 : ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు పేరిట ఒక దినపత్రిక నడపాలని కాంగ్రెసు పార్టీ విజయవాడ కాంగ్రెసు వర్కర్స్ పోరమ్ సమావేశమై ఒక తీర్మానం ద్వారా విజ్ఞప్తి చేసింది. ప్రకాశం పంతులుగారి శతజయంతి ఉత్సవాలను నిర్వహించబడుతున్న సందర్భంగా కొన్ని సూచనలు చేస్తూ యీ సమావేశం స్వర్గీయ నాయకుని కుటుంబానికి అలవెన్సు వెయ్యిరూపాయలు దాకా పెంచాలని, ఆయన సంస్మరణ తపాలా బిళ్ళను 23వ తేదీ ఆగస్టు నాటికే విడుదల చేయాలని కూడా యీ కాంగ్రెసు కార్యకర్తల "పోరం" కోరింది.

దేశంలోగల ఆనుపత్రులకు జాతీయ నాయకుల పేర్లుండాలని కూడా మరో తీర్మానంలో వీరు విజ్ఞప్తి చేశారు.

—:o:—

పార్వతీపురం లైన్సుక్లబ్ కార్యవర్గం

పార్వతీపురం, జూలై 24 : పార్వతీపురం లైన్సుక్లబ్ అధ్యక్షులుగా శ్రీ జి. కె. శాస్త్రి, కార్యదర్శిగా శ్రీ జీవరామ్‌మీరు, కోశాధికారిగా శ్రీ బి. చంద్రశేఖరరావులు పదవీ స్వీకారం చేశారు.

లైన్సుక్లబ్ సభ్యుడు శ్రీ సి హెచ్. జగ్గారావు పశువుల

మీకు నేను కావాలో, ఆమెగం కావాలో, తేల్చుకోండి అని ఇలాలంటే భర్త ఏం చెయ్యాలి?

జూలై 28 మ్యాట్నీతో ప్రారంభం

మహేజా పిక్చర్స్ సమర్పించు దేవర్ ఫిల్మ్స్

ప్రాణస్నేహితుడు

ఈస్ట్‌మన్ కలర్

దర్శకత్వం ఎమ్.ఏ. తిరుముగం సంగీతం: కె.వి. మహదేవన్, పాటలు ఆరుద్ర

అన్నపూర్ణ రిలీజ్

11 నగరాలలో నివాస పరిసరాల అభివృద్ధి

కేంద్ర గృహనిర్మాణ శాఖ ప్రణాళిక: 1974కు కోటిన్నర కుటుంబాలకు యిళ్ళ స్థలాలు

న్యూఢిల్లీ, జూలై 24: 8 లక్షలు జనాభాగల 11 నగరాలలో మానవ నివాస పరిసరాల మెరుగుదలకార్యక్రమాన్ని చేపట్టారు. 20 కోట్ల రూపాయలు ఖర్చు అయ్యే యీ పథకం ప్రకారం నగరాలలోని మురికి వాడలలో విద్యుత్ సరఫరా, నీటి సరఫరా, పాయఖానాలు, పేవ్‌మెంట్లు మొదలైన కార్యక్రమాలు నిర్వహిస్తారు.

ప్రతి రాష్ట్రంలో ఒక్కొక్క నగరంలోగాని, పట్టణంలోగాని యీ పథకాన్ని అమలు చేయవలసిందిగా కేంద్రమంత్రి గృహనిర్మాణ శాఖ ప్రణాళికా సంఘాన్ని కోరింది. కేంద్ర గృహ నిర్మాణ శాఖకు సంబంధించిన పార్లమెంటరీ సభ్యుల సలహా సంఘం సమావేశంలో మంత్రి గుజ్రాల్ ప్రసంగిస్తూ పై విషయం తెలిపారు. పార్లమెంటు సభ్యుల సలహాసంఘ సమావేశం మొన్న పాండిచ్చేరిలో జరిగింది.

భూములులేని కార్మికులకు యిళ్ళస్థలాలు కేటాయించటానికి గట్టి ప్రయత్నం జరిగినట్లు తమ ప్రసంగంలో మంత్రి అన్నారు. 1974 నాటికి మామూలు 1 కోటి 50లక్షల కుటుంబాలకు యిళ్ళస్థలాలు కేటాయించాలని ప్రయత్నం జరుగుతున్నట్లు గూడా ఆయన అన్నారు.

అనేక రాష్ట్రాలు యిళ్ళ స్థలాలకై భూములను సేకరించి, వాటిని అభివృద్ధి చేయటానికి పథకాలను రూపొందించాయి. యిటువంటి పథకాలకు కేంద్రం పూర్తిగా సబ్సిడీ యిస్తుంది అని ఆయన తెలియజేశారు.

ఇంతవరకు మైసూరు, కేరళ, ఉత్తర ప్రదేశ్, తమిళనాడు సమర్పించిన పథకాలను కేంద్రం ఆమోదించింది. ఆంధ్రప్రదేశ్, బీహార్, ఒరిస్సా రాష్ట్రాలు పంపిన పథకాలపై పరిశీలన జరుగుతోంది.

పట్టణ భూములను సమాజపరం చేసే పథకం త్వరితంగా అమలు జరగాలనీ, నగర, ప్రాంతీయ ప్రణాళికలను సరియైన పద్ధతిలో రూపొందించి పట్టణ భూములపై పన్నుడి తగ్గించాలనీ సభ్యులు కోరారు.

ఆరోగ్యంగా వుండేం
సుకుమార్గదర్శక
డా. రాయ్
Govt. Regd
సిక్స్ స్పెషలిస్ట్
(గుండె, నరాలు, మధుమేహ వ్యాధులు) సంప్ర
దింపు వేళలు: ఉ.8-1, సా.4-9.30
రాయ్ మెడికల్ హాల్
ఆంకార్ టాకీస్ ఎదుట, విజయవాడ-3
ఫోన్: 74658

గిడ్డంగుల లోటువల్ల బియ్యం సేకరణలో యిబ్బందులు

శాసనసభలో మంత్రి వివరణ

హైదరాబాద్, జులై 24: రాష్ట్రంలో ప్రస్తుతం వరి ధాన్యం సేకరణ జరగటం లేదనీ బియ్యం మటుకే సేకరింపబడుతున్నదనీ నిన్న శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ ఎం. నాగిరెడ్డి ప్రశ్నకు సమాధానంగా పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు తెలియజేశారు. పశ్చిమ గోదావరి జిల్లాలో గిడ్డంగి సౌకర్యాలు చాలినంత లేనందువలన ఆ జిల్లాలో సేకరణ కార్యక్రమం దెబ్బతిన్న మాట నిజమేనని గూడా మంత్రి తెలిపారు.

కేంద్ర సచివాలయం అధినంలో గల రెవిన్యూ బోర్డు వారిని అదనపు గిడ్డంగి సౌకర్యాలను సమకూర్చవలసిందిగా ఆహార సంస్థకు ఆదేశాలు జారీచేసినట్లుగూడా మంత్రిచెప్పారు.

ఆహారసంస్థ కొన్ని అదనపు సౌకర్యాలు చేసింది. పశ్చిమ గోదావరిజిల్లా మిల్లర్లు యితర జిల్లాలలోగల గిడ్డంగులకు ధాన్యం లీసుకువెళ్లి యిచ్చేటట్లు, ఒక చక్కెర కర్మాగారంలో అదనపు నిల్వల సౌకర్యాలు సమకూర్చుకొనటం, కొన్ని పాఠశాలలు, కళాశాలలో బియ్యం నిల్వచేయటం వంటి ఏర్పాట్లను భారత ఆహారసంస్థ చేసింది.

లోటు ప్రాంతాలకు సరఫరా చేయటానికై బియ్యం రవాణా త్వరితం చేయటానికి వీలుగా అవసరమైనన్ని వాగన్లు సరఫరా చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రాన్ని రైల్వే శాఖను కోరింది అని కూడా మంత్రి తమ సమాధానంలో తెలియజేశారు.

—:o:—

సిమ్లా ఒప్పందానికి ప్రతిఘటన

వాజపాయ్ గ్వాదా పయనం

న్యూఢిల్లీ, జులై 24: గత డిసెంబర్ యుద్ధంలో భారతసేనలు ఆక్రమించుకున్న పాకిస్తానీ భూభాగాలను సిమ్లా ఒప్పందంకింద తిరిగి పాకిస్తాన్‌కు అప్పగించడాన్ని ప్రతిఘటిస్తూ సత్యాగ్రహం జరిపేందుకు జనసంఘ అధ్యక్షుడు శ్రీ అతిల్‌బిహారీవాజపాయి నిన్న రాత్రి జోధపూర్ బయలుదేరి వెళ్లారు. అక్కడనుంచి ఆయన గ్వాదా వెడతారు.

గ్వాదానగర ప్రాంతంలో శ్రీ వాజపాయితో పాటు బార్మర్‌జిల్లా నుంచి పెక్కుమంది జనసంఘ కార్యకర్తలు, భూనర్‌నుంచి పార్లమెంటు సభ్యుడు శ్రీ ఈశ్వర్ చౌధురి నాయకత్వాన అయిదుగురు సభ్యులు బృందం ప్రవేశిస్తారు.

గ్వాదానగరం ప్రస్తుతం భారత ఆక్రమణలోవున్న పాకిస్తాన్ భూభాగంలోవుంది.

శ్రీ వాజపాయి నిన్న ఇక్కడ చాంది పౌక్‌లో ఒక బహిరంగసభలో మాట్లాడుతూ, సిమ్లా ఒప్పందానికి నిరసన తెలపడానికి, డిసెంబర్ యుద్ధంలో పాకిస్తాన్ నుంచి శరణార్థులుగా భారత్ వచ్చినవారు లేక ప్రస్తుతం భారత్ అదీనంలో వున్న పాక్ ప్రాంతంలో నివశిస్తున్న లక్షమంది హిందువుల దయనీయ స్థితిని ప్రభుత్వం దృష్టికి తేవడానికి తాను గ్వాదా వెడుతున్నానని అన్నారు. ఈ శరణార్థులంతా పాకిస్తాన్ తిరిగి వెళ్లాలని భారత ప్రభుత్వం పట్టుబడ తున్నదని. ఈ వైఖరి ఈ ప్రజలను తోడేళ్లకు విడిచిపెట్టటం తప్ప మరొకటి కాదని ఆయన అన్నారు.



ఎంత డబ్బు కూడబెట్టినా మనవెంట
పూచిక పుల్లయినా రాదు.
ఈ నగ్నసత్యం తెలియక వెర్రి
వ్యామోహంతో డబ్బు డబ్బని
చివరిదాకా తాపత్రయ పడతారు!
పెద్దమనిషిగా చెలామణి అవుతున్న
నయవంచితుడు శశిభూషణం
చెపుతూన్న సుభాషితాలు...

జైశంకర్ అండ్ కంపెనీ వారి

కోడలుపిల్ల

దర్శకత్వం: ఎమ్. మల్లికార్జునరావు
బి. ఇంద్రనారాయణ్ శెట్టియార్

సోర్ స్ట్రిబ్యూటర్స్: లక్ష్మీకంబైన్స్ లక్ష్మీ ఫిలింస్ రిలీజ్

కళ్ళు విప్పి ఎరుగని మేటి వర్ణ చిత్రం!

ఆత్మీయతను బంపుకుని
అహంభావాన్ని పెంచుకున్నావు!
ఆడదాని వన్న మాటే
మరచి పోయావు!

కృష్ణ కదులుతూ జయప్రద విక్టరీ

పండంటి కాపురం

ఈస్ట్‌మన్ కలర్

నిర్మాత: జి. హనుమంతరావు దర్శకత్వం: పి. లక్ష్మీదీపక్

పూర్ణా రిలీజ్

NAVRANG



జూలై 28 విడుదల!

విజయవాడ: మేనక [A-C]
వైజాగ్: మనోరమ [DE-LUXE]
కాకినాడ: కల్పన
గుంటూరు: శ్రీవిజయలక్ష్మి

ఉదయం ఆటతో

జూబిలీ సంస్థ ఫిలింయుగ్ వారి

అంకురం అంకురమే

ఈస్ట్‌మన్ కలర్

రిషి, రికేష్, రోషన్, ప్రాణ్ నటించిన రొమాంటిక్ మ్యూజికల్ హిట్!!

నిర్మాత: జె. భీంప్రకాశ్
దర్శకత్వం: రఘునాథ్ జలాని
సంగీతం: శంకర్-జైకిషన్
ఆంధ్ర: వెరైటీ లిమిటెడ్
పబ్లిక్: బలరాం పిక్చర్స్

మరో 3 ఏండ్లపాటు భారత-ఫ్రెంచి వ్యవసాయ ప్రాజెక్టు అమలు

(స్వకీయ విలేఖరి)

అనంతపురం, జూలై 24: భారత — ఫ్రెంచి వ్యవసాయ ప్రాజెక్టు అమలును ఇప్పటి నుండి మరో 3 ఏండ్లపాటు పొడిగించడానికి ఫ్రెంచి బృందము నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

శ్రీ బవర్ నాయకత్వములోని యీ ఫ్రెంచి బృందమువారు యిటీవల యిక్కడకువచ్చి, ప్రాజెక్టుకు సంబంధించిన స్థానిక బృందముతో చర్చలు జరిపారు. ఫ్రెంచి బృందములో శ్రీ బవర్, శ్రీ మేయర్, శ్రీమతి హారిస్ ఉన్నారు.

వీరికి రెడ్డిపల్లె వ్యవసాయ క్షేత్రములో స్థానిక భారత—ఫ్రెంచి ప్రాజెక్టుకు సంబంధించి జరిగిన కృషి బాగా నచ్చింది.

భారత్ — ఫ్రెంచి వ్యవసాయ ప్రాజెక్టు క్రింద ప్రతిపాదింపబడిన సాంద్ర గ్రామాభివృద్ధి పథకానికి సంబంధించిన కార్యకలాపాలను పరిశీలించే నిమిత్తము ఫ్రెంచి బృందం వారు యిటీవల కూడేరు సమితిలోని గొంది రెడ్డిపల్లెను సందర్శించారు. వీరు జిల్లా కలెక్టరు శ్రీ ఆర్. వి. కృష్ణన్ వెంటవెళ్లారు. గ్రామ రైతులు ఫ్రెంచి బృందం వారికి హృదయ పూర్వకమైన స్వాగతం యిచ్చారు.

రైతులు మేలైన వ్యవసాయ పద్ధతులను చేబట డం ద్వారా తమ ఆర్థిక పరులను స్థిర పరచుకోవాలని, వ్యవసాయాన్ని మెరుగు పరచుకోవాలని శ్రీ కూడర్ విజ్ఞప్తి చేశారు.

అగ్రికల్చరల్ అసిస్టెంట్ శ్రీ శివారెడ్డి భారత్—ఫ్రెంచ్ వ్యవసాయ పథకము ప్రధాన లక్ష్యాలను వివరించారు. ఈ పథకమును విజయవంతంగా అమలు జరుపాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

సమితి ఉపాధ్యక్షుడు శ్రీ సి. మల్లిరెడ్డి జిల్లా కలెక్టరుకు ఒక విజ్ఞాపన పత్రమును సమర్పించారు. అందులో యితోధికంగా ట్రాక్టర్లు సరఫరా చేయాలని, బావుల లోతు చేయడానికి, పునరుద్ధరణకు, కొళ్ళ పెంపక కేంద్రాలను ప్రారంభించేందుకు పాఠశాల భవన నిర్మాణానికి ఆర్థిక సహాయము సమకూర్చాలని, బలవర్ధకాహార కార్యక్రమమును, వయోజన విద్యాకేంద్రమును ప్రారంభించాలని కోరారు.

స్కూలు భవన నిర్మాణానికిగాను రు.6 వేలు సమకూరుస్తామని కలెక్టరు హామీ ఇచ్చారు.

—:o:—

మూడు నెలలుగా జీతాలు లేని సిబ్బంది

తెనాలిలో తాలూకా జూనియర్ కళాశాల స్థితి

తెనాలి, జులై 24: గత మూడు మాసాలుగా తాలూకా జూనియర్ కళాశాల సిబ్బందికి జీతాలు చెల్లింపడం జరుగలేదని ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. ఎస్. ఆర్. కె. శర్మ తెలియజేస్తున్నారు.

ఫీజు రాయితీ మొత్తాన్ని భర్తీ చేయడానికి ప్రభుత్వం రు. 70 వేలు ఇవ్వవలసి వుందని ఆయన అన్నారు. పెక్కుమారులు విజ్ఞప్తి చేసినా ఆ మొత్తం విడుదల కాలేదు. పూర్వంటి టీచింగ్ గ్రాంటు లేకుండా యాజమాన్యంవారు ఈ జూనియర్ కళాశాలను గత మూడు సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారన్నారు. ఫీజు రాయితీలు నిర్బంధంగా వుండాలని పేర్కొంటూ ఆ మొత్తాన్ని యాజమాన్యంవారికి ప్రభుత్వం ఇవ్వకపోతే యాజమాన్యం వారికి చాలా యిబ్బందిగా వుంటుందన్నారు.

—:o:—

తెనాలిలో క్లియరింగ్ హౌస్

తెనాలి, జులై 24: పట్టణంలోని బ్యాంకుల నుంచి చెక్కులు, డ్రాఫ్టులు మార్పిడికోసం ఇక్కడ స్టేట్ బ్యాంకులో క్లియరింగ్ హౌస్‌ను ప్రారంభించారు.

ఇక నేను మాట్లాడను!

పోట్లాడాలంటే మా వారితో ఈ మధ్య
బాలా ఇబ్బందిగా వుంది పిన్ని
మాటకు ముందు "ఇక నే మాట్లాడను"
అంటున్నారు!
అదా సంగతి
దత్తపుత్రుడు సినిమ
చూడమ్మాయి నీకు అర్థమవుతుంది!

లక్ష్మీ కంబైన్స్

వినోద్ ఖన్నా గురుదత్ ఫిలిమ్స్ కంబైన్స్ 'మేమ్‌సాబ్' చిత్రంలో

"బర్మాలి అంటే
నాకెంతో యిష్టం.
కమ్మని రుచి,
ధారాళమైన పొగ"

అని అంటారు వినోద్ ఖన్నా

చిత్రసీమకు ప్రియమైనది

గరిష్ట ధర: 10 కి 75 పై.
(స్థానిక పన్నులు లోబడి)

ఇండియా టొబాకో కంపెనీ లిమిటెడ్ వారి శ్రేష్ఠమైన పొగాకు.

BKC-4-71 TEL

మంచి ఎంజిన్‌తో ఎక్కువ చేపలు...

కిర్లోస్కర్ వారి ఆర్.వి.ఎమ్ సీరీస్‌కు చెందిన వాటర్‌కూల్డు మెరీన్ ఎంజిన్లు లోతు సముద్రాల్లో తిరగటానికి అనువుగా చేయబడినవి. అనవసరపు కర్రల సముద్రంలోకూడా నమ్మదగినవి. శక్తికి శక్తికలిగి, పరిపంచటానికి తక్కువ ఖర్చు అయేవి. సరసమైన ధర.

వీటి ప్రత్యేకతలు

■ ఒక్కొక్క సిలిండరులోను, సిలిండరు హెడ్డులోను వీటితో రబ్బరు రింగులతో చేరకగా నిర్వహించటానికి వీలు. ■ సముద్రపు నీటిలో తుప్పుపట్టని అల్యూమినియమ్ ఎల్లాయ్ పెల్ప్ ప్రైమింగ్ పంపులు. ■ 12 వోల్టుల కరెంటు స్టార్టరేకాక, చేతితోకూడా స్టార్టుచేయవచ్చును. ■ పెంచినకూడా నడవదగిన పదుపాయం ■ బలమైన 1:1, 2:1 లేక 3:1 గియర్ బాక్సు ■ స్టెయిన్‌లెస్ స్టీలు ప్రొపెల్లరు షాఫ్టు, మరియు బేరింగ్సు చేయబడిన మూడు లేక నాలుగు లేక్కల మేంగనీస్ బ్రాంజి ప్రొపెల్లరు ■ 32 B.H.P. నుంచి 63 B.H.P. దాకా ఉపయోగించుకోవటానికి వీలైన శక్తి.

అన్ని పెద్ద చేపల కేంద్రాలలోను పరిశోధనాలు, తీపేరు సౌకర్యాలు స్థానిక డీలర్లవద్ద మంచిగా దొరుకుతాయి.



Kirloskar®

వాటర్‌కూల్డు
ఆర్ వి-4 ఎమ్ &
ఆర్ వి-6 ఎమ్
మెరీన్ డీసెల్ ఎంజిన్లు:
32 నుండి 63 B.H.P. వరకు

కిర్లోస్కర్ ఆయిల్ ఎంజిన్స్ లి.,
రిజిస్టర్డ్ ఆఫీస్: 13, లక్ష్మణరావ్ కిర్లోస్కర్ రోడ్, పూనా-3 (ఇండియా)

Registered User—Kirloskar Oil Engines Ltd., Poona-3

RAAS/KOE/RVM-24 TEL

శాఖలు: గుజరాతులకు రిజిస్టర్డ్ డీలర్లు: మెస్సర్స్ దజ్జు. ఆర్. కర్‌వాల్‌కర్ ట్రేడర్స్ ప్రైవేట్ లిమిటెడ్, పెస్టన్ చాంబర్స్, దాదర్ స్ట్రీట్, బొంబాయి-1 ■ ఫోన్. 253867 ■ మెస్సర్స్ దజ్జు. ఆర్. కర్‌వాల్‌కర్ ఎంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్, 7, శిల్పా పంచాయత్ బిల్డింగ్, ఆర్డ్రా, అహమ్మదాబాద్-1. ■ ఒరిస్సాకు రిజిస్టర్డ్ డీలర్లు: మెస్సర్స్ కిర్లోస్కర్ ట్రేడర్స్ లిమిటెడ్, క్లేషన్ సర్కిల్, అనపల్, భువనేశ్వర్ ■ పశ్చిమ బెంగాల్‌కు రిజిస్టర్డ్ డీలర్లు: మెస్సర్స్ కిర్లోస్కర్ ట్రేడర్స్ లిమిటెడ్, 6వ ఫ్లోర్, 'ఎవరెస్టు', 46-సి, చౌరంగీ రోడ్, కలకత్తా-13 ■ ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడులకు రిజిస్టర్డ్ డీలర్లు: మెస్సర్స్ ఎస్కార్ట్స్ లిమిటెడ్, పోస్టు బాక్సు 1288, బొంబాయి-1 ■ గ్రాంటీలు: పుణ్రాపు-పోస్టు బాక్సు 1878 ■ హైదరాబాద్-8/9 గ్రీన్ గేట్

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press Gandhinagar Vijayawada-3, Editor: S. Radha krishna Vijayawada, Phone: 45667 & 75226.